బీసీ హాస్టళ్ల మరమ్మతులకై నిధులు విడుదల చేయండి 5

# నిజం చెప్పుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పై సమీక్ష సమావేశం 5

సూర్యాపేట మంగళవారం 11-06-2024 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 3 సంచిక: 107 పేజీలు: 4 వెల: రూ.1/-

## ప్రభుత్వ పాఠశాల్లోనే మెరుగైన విద్య

- సెమీ రెసిడెన్షియల్ విద్యావిధానంపై సమీక్ష
- టెన్త్‌లో 10 జిపిఎ సాధించిన విద్యార్థులతో సిఎం రేవంత్

హైదరాబాద్,జూన్10(( నిజం చెపుతాం న్యూస్ )

ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ విద్యావిధానంపై సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 9వ తేదీ నుంచి ప్రారంభమైన జయశంకర్ బడి బాట కార్యక్రమం.. 20వ తేదీ వరకు కొనసాగు తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని అన్నారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, తాను ప్రభుత్వ బడుల్లోనే చదివామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పదవ తరగతిలో 10జీపీఏ సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో సీఎం రేవంత్ ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలన్నారు. నారాయణ, చైతన్య స్కూల్స్ లో చదివితే ఫోటో దిగి నా పిల్లలని చెబుతారని.. కానీ, ప్రభుత్వ స్కూల్స్ లో చదివి రాణిస్తే నా పిల్లలని చెబుతానన్నారు. 90 శాతం ఐఏస్, ఐపీఎస్ ఐఎఫ్ఎస్ అధికారులు ప్రభుత్వ బడుల్లో చదువుకున్నవారేనని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వాహణ మహిళా సంఘాలకే ఇచ్చామన్నారు. విద్యకు కేటాయించే నిధుల్లో ఎక్కువ శాతం జీతాలకే అవుతోందన్నారు. విద్యపై చేసేది ఖర్చు కాదని.. అది, పెట్టుబడని చెప్పారు. విద్యపై




నిరంతరం పర్యవేక్షించేందుకు ఓ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు సీఎం. గత పాలనలో ప్రభుత్వ బడులు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని... విద్యార్థులు లేరనే నేపంతో బడులను మూసేశారని తెలిపారు. ప్రైవేటు స్కూల్స్ కు పంపిస్తే.. అప్పుల పాలవుతారని చెప్పారు. గ్రామాల్లో స్కూల్స్ పై నిర్లక్ష్యం వహిస్తే.. భవిష్యత్ లో తీవ్ర నష్టం జరుగుతుందని సీఎం రేవంత్ అన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ప్రధాని మోడీ



- స్వాగతించిన కార్యాలయ సిబ్బంది
- పీఎం కిసాన్ నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం
- ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్న ప్రధాని

న్యూఢిల్లీ,జూన్10( నిజం చెపుతాం న్యూస్ )

భారత ప్రధానిగా నరేంద్రమోదీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దిల్లీలోని సౌత్‌బ్లాక్‌లోని పీఎంఓ కార్యాలయంలో మూడో దఫా తన విధుల్ని మొదలుపెట్టేశారు. ఈ సందర్భంగా రైతులకే తొలి ప్రాధాన్యం ఇచ్చారు. పీఎం కిసాన్ నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం చేశారు. దీంతో 9.3 కోట్లమంది రైతులకు రూ.20వేల కోట్ల ఆర్థిక సహాయం అందుతుంది. మా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం వారి సంక్షేమానికి సంబంధించినదే కావడం విశేషం. రాబోయే రోజుల్లో వ్యవసాయరంగానికి, కర్షకుల సంక్షేమంపై మా ప్రభుత్వం మరింత దృష్టి సారించనుందని సంతకం చేసిన తర్వాత మోదీ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. ఈరోజు మోదీ క్యాబినెట్ తొలి సమావేశం జరగనుంది. పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటు చేయాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్మును అభ్యర్థించనుంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ జరగబోయే సమావేశాల ప్రారంభం రోజున రెండు సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తారు. ఈ ప్రభుత్వ దార్శనికత, ప్రాధాన్యతలను పేర్కొంటారు. 2014, 2019 ఎన్నికల్లో విజయం తర్వాత రెండుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ.. తాజా ఎన్నికల్లో కూటమి విజయదుందుభితో వరసగా మూడోసారి పీఠమెక్కిన ఘనత సాధించారు. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత దేశంలో వరసగా మూడోసారి ప్రధాని అయిన ఘనతను సొంతం చేసుకున్నారు. తాజా కేంద్ర సర్కార్ 71 మంది మంత్రులతో కొలువుదీరింది. అందులో 30 మంది క్యాబినెట్ మంత్రులుగా ఉన్నారు.భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోదీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని పార్లమెంట్ సౌత్ బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో ఆయన మూడోసారి తన విధుల్ని నిర్వర్తించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా పీఎంవోలోని ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. వారందరికీ అభివాదం చేస్తూ ఆయన ముందుకు సాగారు. రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం సాయంత్రం ఆయన మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. మోదీతో పాటు 71 మంది కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

## కేబినేట్ కూర్పుపై చంద్రబాబు కసరత్తు

- నేడు కూటమి నేతగా బాబు ఎన్నిక
- వెంటనే గవర్నర్‌కు లేఖ అందించనున్న నేతలు
- జనసేనకు నాలుగు మంత్రి పదవులంటూ ప్రచారం
- పార్టీ ముఖ్యనేతలతో పవన్ సమాలోచనలు

అమరావతి,జూన్10(( నిజం చెపుతాం న్యూస్ )

మంత్రివర్గ కూర్పుపై తెదేపా అధినేత చంద్రబాబు తన నివాసంలో సుదీర్ఘంగా కసరత్తు చేపట్టారు. దీంతో మంత్రివర్గంలో చోటు కోసం పలువురు ఆశావహులు ఆయన నివాసానికి క్యూ కట్టారు. తమ అధినేతను కలిసి ఆయన దృష్టిలో పడేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు, కూటమి ఎమ్మెల్యేలంతా మంగళవారం చంద్రబాబును ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎన్నుకోనున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చంద్రబాబు పేరును ప్రతిపాదించే అవకాశం ఉన్నట్లు సమాచారం.



## బిజెపిలోకి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- హరీష్ నాయకత్వంలో చేరే యోచన
- కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ వ్యాఖ్యల దుమారం
- అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవన్న హరీష్

హైదరాబాద్,జూన్10( నిజం చెపుతాం న్యూస్ )

అసలే తెలంగాణ అసెంబ్లీ ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీ, లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మాజీ సీఎం కేసీఆర్‌ను మరింత నిరుగార్చాయి. దాంతో బీఆర్ఎస్ మనుగడపై అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తరువాత రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగు అవుతుందని సైతం కొందరు నేతలు వ్యాఖ్యానించారు. పార్టీని కాపాడేందుకు కేసీఆర్ కొత్త వ్యూహానికి తెరలేపారని, అందులో భాగంగానే సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు బీజేపీలో చేరతారని ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ పార్టీని కాపాడుకునేందుకు కేసీఆర్ తన మేనల్లుడు హరీష్ రావును బీజేపీలోకి పంపుతున్నారని కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి ఆరోపించారు. వరుస ఓటములతో కేసీఆర్ ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. పార్టీని కాపాడుకునేందుకు కొత్త కుట్రలకు తెరలేపారని, అందులో భాగంగానే హరీష్ రావును బీజేపీలోకి పంపుతున్నారని వ్యాఖ్యానించారు. నువ్వు కొట్టినట్టు చెయ్యి.. నేను తిట్టినట్టు చేస్తా అనే మీ ఎత్తుగడలు అర్థం కాక ఎమ్మెల్యేలు ఆగం అవుతున్నా రంటూ సామ రామ్మోహన్ రెడ్డి చేసిన ట్వీట్ దుమారం రేపుతోంది. అసలే కుమార్తె కవిత ఢిల్లీలో జైల్లో ఉందని, మరోవైపు పార్టీని, ఆస్తుల్ని రక్షించుకునేందుకు, అల్లుడు హరీష్ రావు భుజంపై తుపాకీ పెట్టి కాల్చేందుకు కేసీఆర్ చేసిన కుట్రను రాష్ట్ర ప్రజలు గమనించారని చెప్పారు. బీజేపీలో హరీష్ రావు చేరిక అని కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారాయి. బీఆర్ఎస్ పార్టీ నేతలు అధికార కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ÷ఖజేపీలో చేరుతున్నట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ఒఃఖ ఆ।బజీప మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావును వివరణ కోరింది. తనపై దురుద్దేశంతోనే కొందరు ఇలాంటి తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తున్నారని.. ఇలాంటి తప్పుడు ప్రచారానికి పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. తాను క్రమశిక్షణ కలిగిన బీఆర్ఎస్ సైనికుడినని, కేసీఆర్ నాయకత్వంలో పార్టీ కార్యకర్తగానే పని చేస్తానని చెప్పారు. గెలుపు ఓటములు సహజం అని ప్రజా తీర్పుకు అనుగుణంగా పని చేస్తామన్నారు. ప్రజలు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించడమే తన ప్రథమ కర్తవ్యమన్నారు.

## ముంబై విమానాశ్రయంలో 72 బంగారు బిస్కెట్లు పట్టివేత

ముంబయి,జూన్10((( నిజం చెపుతాం న్యూస్ )

ముంబయి విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టుబడింది. ఇద్దరు విదేశీ మహిళల వద్ద 32.79కిలోల బరువున్న 72 బంగారు బిస్కెట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వాటిని లోదుస్తులు, బ్యాగుల్లో దాచి తరలించేందుకు ప్రయత్నించి దొరికిపోయారు. అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని తనిఖీ చేయగా.. భారీగా బంగారం బయటపడింది. దీంతో వారిద్దరినీ పోలీసులు అరెస్ట్ చేశారు.

## చురుకుగా నైరుతి రుతుపవనాలు

### పలు జిల్లాల్లో రానున్న రోజుల్లో వర్షాలు



హైదాబాద్,జూన్10 నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణలోని పలు ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఉత్తర అరేబియా సముద్రం, మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాల్లో రుతుపవనాలు విస్తరించనున్నాయి. నాసిక్, నిజామాబాద్, సుకుమా, విజయనగరం, ఇస్లాంపూర్ వరకు విస్తరించనున్నాయి రుతుపవనాలు.నైరుతి రుతుపవనాల విస్తరణ నేపథ్యంలో తెలంగాణలో రానున్న మూడు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నల్లగొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. దీంతో మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది. ఇక రానున్న ఐదు రోజుల పాటు ఈ రాష్ట్రాల్లోఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే.. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నందున రెండు రోజుల పాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.దీంతో.. రుతుపవనాలు వేగంగా విస్తరించడం, ఉపరితల ఆవర్తనం కారణంగా తెలంగాణ ప్రభుత్వం పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. తెలంగాణలోని రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ నాగర్ కర్నూల్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల, హైదరాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉంది. ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కాగా.. హైదరాబాద్‌లో మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు.



## సోనియా కుటుంబంతో హసీనా భేటీ

**ఆత్మీయంగా పకలరించుకున్న నేతలు**

న్యూఢిల్లీ,జూన్10( నిజం చెపుతాం న్యూస్ )

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాను.. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా సోమవారం ఢిల్లీలో కలిశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన హసీనా సోమవారం స్వదేశానికి తిరిగి వెళ్లనుండగా.. హస్తినలో సోనియా కుటుంబ సభ్యులతో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. హసీనా, సోనియా భేటీలో ఇరు కుటుంబాల మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. శనివారం ఢిల్లీకి చేరుకున్న షేక్ హసీనా ఆదివారం జరిగిన ప్రధాని మోదీ, ఆయన మంత్రివర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. అయితే హసీనా, గాంధీ కుటుంబానికి మధ్య ఏళ్లుగా అనుబంధం ఉంది. షేక్ హసీనా తండ్రి, బంగ్లాదేశ్ వ్యవస్థాపక నేత షేక్ ముజిబుర్ రెహమాన్, అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీతో సత్సంబంధాలు కలిగి ఉండేవారు. 1971లో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో ఇందిరా గాంధీ కీలక పాత్ర పోషించారు. పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌ను విముక్తి చేశారు. ఆ దేశ స్వాతంత్ర్యానికి మద్దతు ఇవ్వడంతో అప్పటి నుంచి ఇందిరా కుటుంబంతో వారికి సత్సంబంధాలు ఏర్పడ్డాయి.

## నిఘా పెట్టండి జగన్ ముఠా మింగిన ప్రతి పైసా కక్కించండి ముఖ్యమంత్రి కి జివి వినతి



వినుకొండ రూరల్ జూన్ 10 (నిజం చెపుతాం) అయిదేళ్లగా అడ్డుఅదుపూ లేని దోపిడీతో జగన్ రెడ్డి ముఠా మింగిన ప్రతిపైసా కక్కించి తీరతాం అన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అప్ప టి వరకూ తాడేపల్లి నుంచి బయటకు దారి తీసే ప్రతిమార్గంలో పోలీసులు నిశితంగా నిఘా పెట్టాలని సూచించారు జీవీ. తాడేపల్లి ప్యాలెస్, చుట్టుపక్కల ప్రాంతాల్లోనే వైకాపా దొంగలు స్థావరాలు ఏర్పాటు చేసుకున్నారన్న సమాచారం నేపథ్యంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరన్నారు జీవీ. సోమవారం ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఇసుక, మద్యం సహా వైకాపా ప్రభుత్వంలో జరిగిన ప్రతి అవినీతి, అక్రమాలపై సరైన రీతిలో విచారణలు జరిపించాలని ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. జ్యూడిషియల్ కమిషన్లు, ప్రత్యేకదర్యాప్తు బృందాలు ఏర్పాటు చేసి అందర్నీ బోనులో నిలబెట్టలని కోరారు. మరీ ముఖ్యంగా సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్గా పనిచేసిన విజయ్కుమార్ రెడ్డిని అడ్డం పెట్టుకుని జగన్రెడ్డి సొంతపత్రికకు వందల కోట్ల ప్రకటనలు, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ద్వారా ఐప్యాక్, అనుకూ ల మీడియా సంస్థలు, వ్యక్తులకు అక్రమంగా మళ్లించిన వందల కోట్ల రూపాయల లావాదేవీలపై ప్రత్యేకదృష్టి పెట్టాలని కోరారు జీవీ ఆంజనేయులు.

## గోరంట్ల ను కలిసిన సచివాలయ సిబ్బంది

రాజమహేంద్రవరం రూరల్: జూన్ 10 ( నిజం చెపుతాం న్యూస్ కడియం)

కడియం మండలం గ్రామ, వార్డు సచివాలయ యూనియన్ నాయకులు,సిబ్బంది రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని మర్యాద పూర్వకంగా కలిసారు. సోమవారం కడియం నుండి బయలుదేరిన సిబ్బంది గోరంట్ల ను ఆయన స్వగృహం లో కలిసి మొక్కను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది పనితీరు బాగుందని, కొత్త ప్రభుత్వ%శీ% లో కూడా మీరు కష్టపడి పనిచేయాలని, మీకు అన్నిరకాల సదుపాయాలు కల్పిస్తామని అన్నట్లు యూనియన్ నాయకులు పేర్కొన్నారు. అలాగే సామాజిక మధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మవద్దని, ఉద్యోగభద్రత ఉంటుందని తెలియజేసారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామవార్డు సచివాలయ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి కాశీ విశ్వనాధ్, కడియం మండల యూనియన్ అధ్యక్షులు కె. సూర్య శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభిమాని మొబైల్ చోరీ

చోరీలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలి

వినుకొండ జూన్ 10 (నిజం చెపుతాం) వినుకొండ నియోజకవర్గ శాసనసభ్యులుగా జీవి ఆంజనేయులు అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన విషయం విదితమే. వినుకొండ నియోజకవర్గ ప్రజలు జీవి పై అపారమైన ఆదరణ చూపించారు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం జీవి ఆంజనేయులు 30వేల పై చిలుకు మెజారిటీ సాధించడం పై నాయకుల్లో కార్యకర్తల్లో అభిమానుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఎమ్మెల్యే గా గెలుపొందిన జీవి ని స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపెందుకు నియోజకవర్గంలోని తేదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, ప్రభుత్వ అధికారులు క్యూ కట్టారు. జీవి ఆంజనేయులు విజయవార్త అందుకున్న సమయం నుండే జీవి నివాసంలో తిరునాళ్ళ సందడి నెలకొంది. ఈ సమయమే అదునుగా భావించిన జేబు దొంగలు, మైబైల్ దొంగలు తమ హస్తలాఘవాన్ని చాకచక్యంగా ప్రదర్శించారు. జీవికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపెందుకు వచ్చిన వారి జోబులకు కన్నాలు వేశారు. జీవి ఆంజనేయులుకు శు భాకాంక్షలు తెలిపి బయటకు చేరుకుని తీరిగ్గా తమ జేబులు చూసుకున్న వారికి వారు జీవికి శుభాకాంక్షలు తెలిపిన ఆనందం కొంత సమయం లోనే ఆ ఆనందాన్ని ఆవిరి చేశారు. ఎంత ధైర్యం ఉంటే జీవి ఇంట్లో తమ హస్తకాలను ప్రదర్శించారో వారికే ఎరుక. జివి కి శుభాకాంక్షలు తెలిపెందుకు వెళ్లి 26 వేల రూపాయలు విలువచేసే మొబైల్ పోగొట్టుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. నూజెండ్ల మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వర్తించే ఓ ఉద్యోగి జీవి అభిమాని జీవి కి శుభాకాంక్షలు తెలిపెందుకు గత మూడు రోజుల క్రితం జీవి నివాసానికి వెళ్లారు అక్కడ ఇసుక వేస్తేరాలనంతమంది జనం తన సహా ఉద్యోగులతో ఎలాగోలా ఆ కిక్కిరిసిన జనం మధ్య వెళ్లి జీవి ఆంజనేయులుకు శుభాకాంక్షలు తెలిపి బయటకు వచ్చి మొబైల్ కోసం జేబులో చూడగా అప్పటి వరకూ జేబులో ఉన్న 26 వేల రూపాయలు విలువ చేసే మొబైల్ గుర్తుతెలియని జేబు దొంగ మాయం చేశాడు. చేసేదేమీ లేక ఉసూరుమంటూ వినుకొండ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 12వ తారీఖు చంద్రబాబు ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు లక్షలాదిగా తరలి వస్తారు. పోలీసులు జేబు దొంగలపై ప్రత్యేక నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రజలు కూడా ఎవరికివారు తమ వస్తువులు డబ్బుపై తగు జాగ్రత్తలు పాటిస్తే జేబు దొంగల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చు.

## ఈనెల 29న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి... చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ గీతా వాణి



ధర్మవరం జూన్ 10 (నిజం చెపుతాం) ఈనెల అనగా జూన్ 29వ తేదీన కోర్టు ఆవరణములో జాతీయ లోక్ అదాలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జ్, లోక్ అదాలత్ చైర్మన్ గీతా వాణి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ- అమరావతి వారి ఆదేశాలు ప్రకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కక్షిదారులు, పోలీసులు, న్యాయవాదులు, బ్యాంకు రుణం పెండింగ్ ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. రాజి కా దర్గా సివిల్, క్రిమినల్, సారాయి కేసులు మొదలగునవి పరిష్కరించుకోవాలని తెలిపారు. రాజీమార్గమే రాజమార్గంగా వెళితే ఇరువురికి మంచి తో పాటు తగిన న్యాయం కూడా జరుగుతుందని తెలిపారు.

## నీట్ లో మల్లిఖార్జునరావుకి ఆల్ ఇండియా 798వ ర్యాంక్



మల్లిఖార్జునరావుని సన్మానించిన గుడ్ షెఫర్డ్ యాజమాన్యం ఉపాధ్యాయులు

వినుకొండ టౌన్ జూన్ 10 (నిజం చెపుతాం) వినుకొండ లోని గుడ్ షెఫర్డ్ పాఠశాలలో చదివిన విద్యార్థి ఎస్ మల్లికార్జున రావు ఇటీవల కేంద్ర ప్రభుత్వం వారు నిర్వహించిన నీట్ పరీక్షలు ఆల్ ఇండియా ర్యాంక్ 798 సాధించినందుకు అభినందన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఇన్నరెడ్డి మాట్లాడుతూ ఎస్ మల్లికార్జునరావు వినుకొండలో రైల్వేపేటలో నివాసముంటున్న శ్రీనివాసరావు మరియు ఎల్లమ్మ దంపతుల కుమారుడని ఆ విద్యార్థి మా పాఠశాలలో 2017 సంవత్సరంలో ఆరవ తరగతిలో చేరారని తెలిపారు. పాఠశాల నిర్వహించే పరీక్షలలో ఉత్తమమైన మార్కులు సాధిస్తూ 2021 లో పదవ తరగతి పూర్తి చేశారని తెలిపారు. ఆ విద్యార్థి మంచి ప్రణాళికతో చదువుకునేవాడని తెలిపాడు. కేంద్ర ప్రభుత్వం వారు ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలు 24 లక్షల మంది విద్యార్థులు రాశారని అందులో ఆంధ్రప్రదేశ్ నుండి వినుకొండ నుండి ఎస్ మల్లికార్జున 720 మార్కులకు గాను 706 మార్కులు సాధించి ఆలిండియా 798వ ర్యాంకు సాధించారని తెలిపారు. లక్ష్యాలను సాధించడానికి ఆర్థిక సమస్యలు అడ్డు కావు అని తెలియజేసిన విద్యార్థి అని తెలిపారు నీట్ ఎగ్జామ్ కి సంబంధించిన రిఫరెన్స్ బుక్స్ మా స్కూలు లైబ్రరీలో అందుబాటులో ఉంచామని తెలియజేశారు. స్కూల్ డైరెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పడుతామని తెలియజేశారు. విద్యార్థులు ఎప్పుడైతే మంచి ప్రణాళికతో దూర దృష్టితో చదువుతారో వారు ఉన్నతస్థాయి చేరుకుంటారని తెలియజేశారు. స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీ సునీత మాట్లాడుతూ మల్లికార్జున ఆరో తరగతి నుంచి కూడా పరీక్షలలో మంచి ఫలితాలు చూపించేవాడని మంచి ప్రవర్తనతో ఉండేవాడని, మంచి ప్రణాళికతో చక్కగా చదువుకునే వాడు అని తెలియజేశారు. అటు చదువులోనూ క్రీడల్లోనూ బాగా రాణించేవాడని తెలియజేశారు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందని అంటారు దానికి నిలువెత్తు సాక్ష్యం మల్లికార్జున అని తెలియజేశారు. మా విద్యార్థి వినుకొండ పట్టణానికి జిల్లాకే గర్వకారణంగా ఆల్ ఇండియా ర్యాంక్ 798 సాధించాడని అందుకు మేము గర్విస్తున్నామని తెలియజేశారు. ఇలా ప్రత్యేక నైపుణ్యం కలిగిన విద్యార్థులను వెలికితీయడానికి ఒక మంచి ప్రణాళికతో భవిష్యత్తులో ఇలా నీట్ ఎగ్జామ్స్ దృష్టిలో పెట్టుకొని వారికి కావలసినటువంటి రెఫరెన్స్ బుక్స్ ని కూడా అందుబాటులో ఉంచుతామని తెలియజేశారు. ఇలా అన్ని రంగాలలో మా స్కూల్ విద్యార్థులు చదువుల్లోనూ ఆటల్లోనూ ఇటు పాఠశాలకు వినుకొండ పట్టణ ప్రాంతానికి మరియు జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు సాధిస్తున్నారని తెలియజేశారు. ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన విద్యార్థి మల్లికార్జునరావు మరియు వారి తల్లిదండ్రులను స్కూల్ డైరెక్టర్స్ డాక్టర్ ఇన్న రెడ్డి మరియు కిరణ్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మానించారు. గజవల్లి ప్రమీల నగదు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,ఆఫీసు సిబ్బంది మరియు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి కలిసి నడుద్దాం కొడవలూరు పిలుపు

వాకాడు నిజం చెబుతాం జూన్ 10 వాకాడు మండల అభివృద్దే ధ్యేయంగా అధికారం చేపట్టిన టిడిపి నేతలతో కలిసి నడిచేందుకు తామంతా సిద్ధమేనని, కక్ష్యలు మాని అభివృద్ధివైపు అడుగులు వేస్తే వారి వెనక నడిచేందుకు కూడా సిద్ధంగానే ఉన్నామని వైసీపీ సీనియర్ నేత కొడవలూరు భక్తవత్సల రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల వైసీపీ కార్యాలయంలో స్థానిక వైసిపి నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయన ఎన్నికల్లో గెలుపొందిన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్, తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దెల గురుమూర్తిలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమేనని, 2019 ఎన్నికల్లో కూడా వైసీపీకి ప్రజలు అసాధారణ విజయాన్ని అందించారన్నారు. అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పాలన అందించారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వంలో మండల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేశామని, ప్రతిపక్ష నేతలపై ఎప్పుడూ తప్పుడు కేసులు పెట్టడం గాని, కింది స్థాయి కాంట్రాక్టు ఉద్యోగులను మార్చడం వంటి కార్యక్రమాలకు పాల్పడలేదన్నారు. అయినా ప్రజలు ఇటీవల జరిగిన ఎన్నికల్లో మార్పు కోరుకొని కూటమికి అత్యద్భుతమైన విజయాన్ని చేకూర్చారన్నారు. దాన్ని ప్రజలు కోరిన మార్పు దిశగా పాలన చేసి ప్రజాభీష్టం పొందాలి కానీ, కొందరు అక్కడక్కడ తమ పార్టీ కార్యకర్తలపై బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. 30 సంవత్సరాలుగా అధికారంలో కంటే ప్రతిపక్షంలోనే ఎక్కువగా ఉన్నామని, కార్యకర్తలను బెదిరిస్తే బెదిరే పరిస్థితి లేదన్నారు. గతంలో తమ ప్రభుత్వంలో మండల అభివృద్ధికి దీర్ఘకాలిక సమస్యలపై పోరాటం చేసి విఫలమయ్యామన్నారు. తాము ప్రయత్నం చేసి సాధించలేని కార్యక్రమాలను అధికారపక్ష మండల నేతలు సాధిస్తే వారి ముందు తలవంచడానికి తామంతా సిద్ధంగా ఉన్నామన్నారు. సంఖ్యాబలంలో అధికారంలో టిడిపి కూటమి ఉన్నప్పటికీ, 99 శాతం స్థానిక సంస్థలు, ముగ్గురు ఎమ్మెల్సీలు, ఒక ఎంపీ, ఒక జిల్లా పరిషత్ చైర్మన్ కూడా వైసిపివేనని గుర్తు చేశారు. టీడీపీ నేతలు ప్రజాభీష్టం మేరకు, మండల అభివృద్ధికై చేసే ప్రతి కార్యక్రమంలోనూ వివిధ పదవుల్లో కొనసాగుతున్న తమ పార్టీ నేతలంతా వారి వెంటే నడుస్తామని తెలిపారు. వాకాడు మండల రాజకీయాలలో ఇప్పటివరకు కక్షలకు తావు లేదని, అదే వాతావరణన్ని టిడిపి నేతలు కొనసాగిస్తారని భావిస్తున్నామన్నారు. కక్షలకి పాల్పడాలనుకుంటే వారికి ఎవరు శత్రువో వారితోనే పోరాడాలి గాని, కిందిస్థాయి కార్యకర్తల జోలికి వెళ్లొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ చేపట్టాలి.. కేసగాళ్ల శ్రీనివాసులు

ధర్మవరం జూన్ 10 (నిజం చెపుతాం) సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ చేపట్టినప్పుడే మానవతా విలువలు పెంపొందుతాయని కేస గాల్ల శ్రీనివాసులు, డిష్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా నవ్యాంధ్ర ఆల్ ఎంప్లాయిస్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు పెనుబోలు విజయభాస్కర్ జన్మదిన వేడుకలు, కాలేజీ సర్కిల్లో వారి అభిమానులు, మిత్రులు కేక్ కట్ చేసి, వేడుకలను నిర్వహించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విజయభాస్కర్ ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, పట్టణ, ఉద్యోగ సమస్యలపై ఎన్నో అలుపు ఎరగని పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో విజయభాస్కర్ మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ, వారి ఆశయ సాధనాలకు తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిమానులు సీసీ కొత్తకోట రామాంజి, తొండమల గుర్రప్ప, మహేష్, సరితాళ దస్తగిరి, నరసింహమూర్తి, కొత్తపేట మనీ, ముస్లిం తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోదీ పాలాభిషేకం చేసిన బీజేపీ వినుకొండ పట్టణ శాఖ

వినుకొండ రూరల్ జూన్ 10 (నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ వినుకొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా విజయోత్సవాలు నిర్వహించడం జరిగింది. వినుకొండ పట్టణం మెయిన్ బజార్ లోని మద్దు అయోధ్య షాపు వద్ద నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి 74 కేజీల బరువు కలిగిన మిఠాయిలు పంపిణి చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అగ్రరాజ్యంగా అభివృద్ధి చెందిన దేశంగా రూపొందాలని, ప్రజలంతా సుఖశాంతులతో సంక్షేమ రాజ్యంగా ఏర్పడాలని పట్టణ అధ్యక్షుడు ఆడిటర్ రాఘవులు అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు సుధా గణేష్ బాబు, గర్రె అనిల్, గర్రె రామచంద్ర రావు, ప్రధాన కార్యదర్శులు కోట వెంకట సుధాకర్, దేసు వెంకట లక్ష్మీనారాయణ, కోశాధికారి దేవత చిన్న నరసింహారావు మాజీ కౌన్సిలర్ నల్లం శ్రీనివాసరావు, సీనియర్ కార్యకర్తలు మద్దు అయోధ్య, దోసపాటి గాంధీ, అచ్యుత వెంకటమూర్తయ్య మరియు గుడిపాటి రామమోహన్రావు, పొత్తూరి నగేష్, జక్కా మణికంఠ, గర్రె ప్రతాప్, అప్పల రాజా, ఇమ్మడిశెట్టి రమేష్, కాకుమాను తిరుపాలు, పెంద్యాల మోహన్ రావు , అన్న సాయి, తాత నారాయణమూర్తి , ఘంటసాల రమేష్, దోగిపర్తి బాబు, తాళ్లూరి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశాన్ని విశ్వ విజేత మోడీ మాత్రమే చేయగలడు అంబేద్కర్ ఆశయాలూ మోడీతోనే సాధ్యం


వినుకొండ భాజపా కో కన్వీనర్ ఎం వి అప్పారావు

వినుకొండ జూన్ 10(నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ కూటమి మూడవసారి అధికారం చేపట్టిన సందర్భంగా వినుకొండ భారతీయ జనతా పార్టీ కో కన్వీనర్ ఎంవి అప్పారావు ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవసారి ముచ్చటగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రపంచంలోనే భారతదేశన్ని విశ్వ విజేత చేయడానికి నరేంద్ర మోడీ కృషిని కొనియాడారు. క్యాబినెట్లో 47 మందిని బలహీనవర్గాలకి కేంద్ర మంత్రులు ఇవ్వడాన్ని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలు మోడీ ద్వారానే సాధ్యమని ఓ బీసీలకు 27 సీట్లు ఎస్సీలకు 10 సీట్లు ఎస్టీలకు ఐదు సీట్లు మైనారిటీలకు ఐదు సీట్లు మొత్తం 72లో 47 బలహీనకు వర్గాలకు కేటాయించడం భారతీయ జనతా పార్టీ బలాన్ని తెలియజేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ అంటే బలహీన వర్గాల పార్టీ అని ఆయన అన్నారు. పల్నాడు జిల్లా యువమోర్చా ప్రధాన కార్యదర్శి కవలకుంట జాన్ బాబు, ఓ బి సి జిల్లా జనరల్ సెక్రెటరీ పాలడుగు రాజు, ఈపూరు మండల అధ్యక్షులు వేమా ఏడుకొండలు, శావల్యాపురం మండల అధ్యక్షులు పూరేటి పేరయ్య, యూ మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ శ్రీహరి రాజు, నూజెండ్ల మండలం మోర్చా అధ్యక్షులు పోరంకి తేజ పట్టణ ఓబీసీ మోర్చా కంచర్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడంలోనే ఎంతో సంతృప్తి, సంతోషం ఉంటుంది.. తారక్ చేయూత ట్రస్ట్ అధ్యక్షులు అంకె రామాంజి

ధర్మవరం జూన్ 10 (నిజం చెపుతాం) పేదలకు సేవ చేయడంలోనే సంతృప్తి సంతోషం లభిస్తాయని తారక్ చేయూత ట్రస్ట్ అధ్యక్షుడు అంకే రామాంజి, ఉపాధ్యక్షులు వెంకి, ప్రధాన కార్యదర్శి తుకారాం తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని గీతా నగర్ లో ఒంటరిగా ఉన్న 60 సంవత్సరాలు వయసుగల నారాయణమ్మ తినడానికి తిండి లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటుంది. సమాచారం అందుకున్న తారక్ చేయుట ట్రస్ట్ వారు ఆ ఇంటికి వెళ్లి ఒక నెలకు సరిపడు నిత్యవసర సరుకులను వారు మానవతా దృక్పథంతో అందజేశారు. ఈ సందర్భంగా నారాయణమ్మ తన సంతోషానికి హద్దులు లేవని, ఈ కాలంలో కూడా తారక్ చేయిత ట్రస్టు లాంటివారు ఉండడం మా అదృష్టము అని తెలిపారు. వారికి ఆ భగవంతుని ఆశీస్సులు ఉంటూ, నాలాగా ఎంతో మందికి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణు, గురు తదితరులు పాల్గొన్నారు.

## పురందేశ్వరి కి శుభాకాంక్షలు తెలిపిన జాతీయ బిజెపి కౌన్సిల్ మెంబర్ అంబటి సతీష్



ధర్మవరం జూన్ 10 (నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి కలిసి బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ అంబటి సతీష్ కుమార్ తదితర బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అంబటి సతీష్ కుమార్ మాట్లాడుతూ ఢిల్లీలోని పార్లమెంటు కన్వెన్షన్ హాల్లో కలిసి ఇటీవల పార్లమెంటు ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి నాయకుల విజయంలో కీలక పాత్ర పోషించిన దగ్గుపాటి పురందేశ్వరుని అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలుపుతూ, ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. తదుపరి పురందేశ్వరి మాట్లాడుతూ ధర్మవరంలో మొట్టమొదటిసారిగా బిజెపి అభ్యర్థి సత్యకుమార్ గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఆదోని పార్లమెంట్ కన్వీనర్ రమేష్, రాజమండ్రి బిజెపి సీనియర్ నాయకులు రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే లకు మంత్రు పదవులు ఇవ్వండి...

### ధర్మవరం పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం వినతి

ధర్మవరం జూన్ 10 (నిజం చెపుతాం) ఈ సంవత్సరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ధర్మవరం బిజెపి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాదులు అత్యధిక మెజార్టీతో గెలుపొంది గొప్ప విజయాన్ని సాధించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ధర్మవరం పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి, కార్యదర్శి హేమంత్ కుమార్, ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్, రంగ మాది నారాయణ, గౌరవ అధ్యక్షులు పోలా వెంకటరమణ, కలవల రాంకుమార్ లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సెమినారాయణ స్వామి దేవాలయంలో చేనేత వ్యాపారస్తుల అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ధర్మవరం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేక పోయిందని, వ్యాపారస్తులు చేనేత కార్మికులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందని వారు తెలిపారు. 56 సంవత్సరాలు తర్వాత బీసీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ కు ఎమ్మెల్యే గా అవకాశం బిజెపి పార్టీ ఇవ్వడం, నియోజకవర్గ ప్రజలు, వ్యాపారస్తులు, చేనేతలు కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించడం చరిత్రలో చారిష్టాత్మక సంఘటన అని తెలిపారు.

## తీన్మార్ మల్లన్నకు ఓటు వేసిన అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన భువనగిరి మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఆబెద్ అలీ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 10(నిజం చెపుతాం) నల్లగొండ వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా గెలిచిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్క పట్టబద్రులకి భువనగిరి మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఆబేద్ అలీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రశ్నించే గొంతుక పట్టపద్రుల చే ఎన్నుకోబడిన ప్రజా నాయకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విద్యార్థుల ఉద్యోగస్తుల, నిరుద్యోగుల సమస్యల మీద మీ గళాన్ని వినిపిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.

## తెలుగు సంస్కృతి సాహితి జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం

### పాల్గొంటున్న నారాయణపురం సీనియర్ జర్నలిస్ట్ రేవనపెల్లి రాములు




సంస్థాన్ నారాయణపురం జూన్10(నిజంచెపుతాం) :తెలుగు సంస్కృతి సేవా ట్రస్ట్ జాతీయ పురస్కార అవార్డు సందర్భంగా తెలంగాణ సంస్కృతి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ మాచవరం గౌరీ శంకర్ మాట్లాడుతూ మట్టిలో ఉన్నటువంటి మాణిక్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చి ఆదర్శమైనటువంటి జీవితాన్ని జీవించడం కోసం మా సేవా ట్రస్ట్ ద్వారా ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంతోమంది తమ కళారూపాల ప్రదర్శన ద్వారా వెలుగులోని రానటువంటి వ్యక్తులను గుర్తించి ముందుకు తీసుకుపోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.అన్ని వర్గాల ప్రజలను ఆకర్షిస్తూ వారి యొక్క నైపుణ్యాన్ని వాళ్ళ ప్రతిభను గుర్తించి ప్రోత్సాహిస్తూ ముందుకు తీసుకు పోవడంలో ప్రధాన భూమికగా ముందుకు సాగుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ, వద్దామన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,నాయిని రాజేందర్ రెడ్డి, రవీందర్ రావు దేవాదాయ, శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అద్దంకి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి




చౌటుప్పల్,జూన్10 (నిజంచెపుతాం):

చెరుకూరి రామోజీరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చౌటుప్పల్ మండల పత్రికల ఏజెంట్లు, బాయ్స్,రూట్ ఆపరేటర్లు సోమవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులు వెలిగించి అందరూ మౌనం పాటిస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామోజీరావు ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.మల్లేశం,బి.శ్రీను టి.నరసింహ,శ్రీను శ్రీకాంత్,సత్తయ్య, బషీర్,రాజు,సమత్ చోటు,రాజు,రాము, మధు,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కలిసిన దబ్బటి శేఖర్




చౌటుప్పల్,జూన్10 (నిజంచెపుతాం):

వరంగల్ -ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ క్యూ న్యూస్ కార్యాలయంలో తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేసి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ పట్టభద్రులకు అండగా ఉంటూ, వారి సమస్యలపై పోరాటం చేయాలని కోరారు.

## కబ్జాకు గురవుతున్న చింతలకుంట



వలిగొండ జూన్ 10 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో చింతలకుంట సర్వే నెంబర్ 399లో గల 12 ఎకరాల 4 గుంటల భూమి కలదు. ఇందులో గ్రామ ప్రజలు పశువులు, గొర్రెలు మేపుకొని జీవనం సాగించేవారు. వర్షపు నీరు నిలువ ఉంచి గ్రామ ప్రజలు ఉపయోగించుకునేవారు. అట్టి కుంటను కొంతమంది స్వార్థంతో ఆక్రమించి సాగు చేయాలని ప్రయత్నిస్తున్నారు. అందుకు గ్రామ ప్రజలు దాన్ని అడ్డుకొని వలిగొండ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై తహసీల్దార్ తక్షణమే చర్య తీసుకోవాలని కోరారు.

## టైగర్స్ కుంగ్ ఫు కరాటే అకాడమీ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్






ముగిసిన కుంగ్ ఫు శిక్షణ వేసవి శిబిరంలి

చౌటుప్పల్,జూన్ 10 (నిజంచెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా,ఇండోర్ స్టేడియంలో జరిగినట టైగర్స్ కుంగ్ ఫు పోటీలకు ముఖ్యఅతిథిగా భువనగిరి పట్టణ ఎస్సై నాగరాజు విద్యార్థులకు చదువుతోపాటు కుంగ్ ఫు నేర్చుకోవడం వలన ఆరోగ్యం,క్రమశిక్షణ మరియు ఆత్మరక్షణ మంచి మేధస్సు గుండె ధైర్యంతో పాటు ఎవరైనా మన పైన దాడి చేసినప్పుడు తమకు తాము రక్షించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ ఈ శిక్షణ శిబిరంలో వివిధ మండలాల నుండి 100 మంది విద్యార్థులు పైగా బెల్టులు సాధించారు,మరియు చౌటుప్పల్ పట్టణానికి చెందిన. ఇద్దరు విద్యార్థులు బండ అనిష్ రాజు. బైకానీ భవాని గత నాలుగు సంవత్సరాల నుండి ప్రాక్టీస్ చేసి వారి యొక్క ప్రతిభ కనబరిచి ఈ యొక్క పోటీల్లో గెలుపొంది బ్లాక్ బెల్ట్ సాధించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాస్టర్ ఎం.శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు మునుకుంట్ల శివ మరియు కోచ్ వడ్డేపల్లి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు



చౌటుప్పల్,జూన్10 (నిజంచెపుతాం):

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా శ్రీ ఆందోల్ మైసమ్మ తల్లి దేవాలయంలో సోమవారం ఉదయం తెలుగుదేశం పార్టీ నేతల పూజా కార్యక్రమం నిర్వహించారు. చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మెల పరిశీలన తో పాటు కార్యకర్తలలో మనోధైర్యాన్ని పెంచుతూ పార్టీ అభివృద్ధి పదంలో నడిపించడానికి కార్యకర్తలను సిద్ధం చేస్తూ ముందుకు సాగుతామన్నారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ బడుగు లక్ష్మయ్య చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్,నల్ల పర్వతాలు యాదవ్,పాశం రఘుపతి,సుంకర జంగయ్య గౌడ్,తడక కోటేశ్వర్,గుర్రం నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ పై దాడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



సంస్థాన్ నారాయణపురం జూన్ 10 (నిజంచెపుతాం):యాదాద్రి భువ నగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల పరిధిలోని పుట్టపాక గ్రామంలో శారీ సెర్మని ఫంక్షన్ కి ఫోటో గ్రాఫర్ గా నారాయణపుర్ గ్రామానికి చెందిన పూలమోని లింగస్వామి వెళ్లి ఫోటోలు తీస్తున్న సమయంలో స్టేజిపై నిలుచొని ఉన్న వారిని ఫోటోలు తీయమని యువకులు ఫోటోగ్రాఫర్ కి మొబైల్ ఫోన్ ఇచ్చారు.సమయం కుదరక ఫోటోలు తీయని ఫోటోగ్రాఫర్ పై దాడికి దిగారు.ఫోటోగ్రాఫర్ కు గాయాలవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఎంతోమంది ఫోటోగ్రాఫర్లు వారి వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తూ కొనసాగు తున్నారు.మా లాంటి దాడులు ఇంకొకరి జరగొద్దని వాటిని అరికట్టాలని రాష్ట్ర బాడి,గ్రేటర్ బాడీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు, స్థానిక మండల అసోసియేషన్ తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి రాజశేఖర్,గ్రేటర్ హైదరాబాద్ నక్క సంజీవ, హయత్ నగర్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ పాలకుల యాదయ్య గౌడ్,కొండ శ్రీకాంత్ గౌడ్,చౌటుప్ప ల్ మండలాధ్యక్షుడు సాయిలు,నారాయణపూర్ మండల అధ్యక్షుడు ఓరుగంటి లింగస్వామి,చిలువేరు శంకర్, చిలువేరు సాయిబాబా,నీళ్ల శివ,నాగరాజు,మహేష్,చిలువేరు శేఖర్,తదితులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



సంస్థాన్ నారాయణపురం జూన్10(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్థానిక చౌరస్తాలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్,యువజన సంఘం అధ్యక్షులు కొప్పు రామకృష్ణ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్,బీసీ సంఘం నాయకులతో కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి బీసీ హక్కుల కోసం ఢిల్లీ నుండి గల్లీ వరకు బీసీల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జాజుల శ్రీనివాస్ మునుముందు ఇంకా బీసీల సంక్షేమానికై పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, బిజెపి నాయకులు సూరేపల్లి శివాజీ,సుర్వి కిషోర్,అప్పనగోని వంశీ,శ్రీనివాస్,రేవనపెల్లి గోపాల్,పవన్,ప్రభు,చిరంజీవి,గణం సునీల్,లక్ష్మణ్,నిరజ్,లోకేష్ తదితరులు పాల్గొన్న .

## పేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట... తీవ్ర ఉద్రిక్తత

- డాక్టర్ల నిర్లక్ష్యంతో వారం రోజుల కిందట మృతి చెందిన యువతి
- యువతి మృతికి కారణమైన డాక్టర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ముందు ఆందోళన నిర్వహించిన కుటుంబ సభ్యులు బంధువులు




సూర్యాపేట ప్రతినిధి జూన్ 10 నిజం చెపుతాం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో తమ కుమార్తె హరిస్మిత(17) మృతి చెందిందని సదరు డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన రత్నావత్ సైదులు రమ్యాల కుమార్తె హరిస్మిత(17) ట్రాన్సిల్స్ తో బాధపడుతూ సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి మే 20న వచ్చింది. పరిశీలించిన సదరు డాక్టర్లు ఆపరేషన్ అవసరమని గుర్తించి ఆపరేషన్కు సంబంధించిన పరీక్షలను చేశారు. అనంతరం ఆపరేషన్ థియేటర్లోకి ఉదయం తొమ్మిది గంటల సమయంలో తీసుకువెళ్లారు. మధ్యాహ్నం అవుతున్న తమ కుమార్తె ఆపరేషన్ థియేటర్ నుంచి బయటకు రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు ఆస్పత్రి హెచ్ ఓ డి నీ కలిశారు. దీంతో ఆమె వారికి సర్ది చెబుతూ అనస్థీషియా వేయడంతో యువతి అపస్మారక స్థితికి వెళ్లిందని తెలిపింది. ఏమి కాదని చికిత్సకు కావలసిన వైద్య సదుపాయాలు ఇక్కడ లేవని నేను గాంధీ ఆసుపత్రికి రాస్తున్నాను అక్కడికి వెళ్లాల్సిందిగా సూచిస్తూ తానే అంబులెన్స్ ను మాట్లాడి హైదరాబాద్కు పంపించింది. అక్కడ రెండు రోజులు వైద్యం అందించినప్పటికీ యువతి స్పృహలోకి రాకుండా ఈ నెల 4న మృతి చెందింది. అనస్తేషియా ఇవ్వాల్సిన వైద్యుడు అనేస్తేషియా ఇవ్వకుండా సదరు వైద్యురాలే తమ బిడ్డకు మోతాదుకు మించి మత్తు మందు ఇవ్వడం వల్ల మృతి చెందిందని తల్లిదండ్రులు ఆరోపించారు. సదరు వైద్యురాలిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి యువతి కుటుంబానికి ఎక్స్గ్రేషియా ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ఆందోళనకు మద్దతు పలకడంతో పోలీసులు వచ్చి సూపరిండెంట్ ను కలిసి మాట్లాడుకోవాల్సిందిగా సూచించారు. దీంతో వారు సూపరిండెంట్ను కలసి మాట్లాడగా ఈ విషయమై విచారణ కమిటీ వేసి కమిటీ నివేదిక మేరకు వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామని తెలిపారు...

## పశువుల వాహనం పట్టివేత

చౌటుప్పల్,జూన్10 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి చెక్‌పోస్టు వద్ద సోమవారం పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా చిట్యాల వైపు నుంచి డీసీఎం టీఎస్ 07 యుఎన్ 2210 అనుమానాస్పద రీతిలో వస్తుండడంతో పోలీసులు వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, వాహనంలో సుమారు 72 పశువులు పశువులు ఉన్నాయన్నారు. విచారణలో డీసీఎం డ్రైవర్ పేరు నునావత్ కృష్ణ, తండ్రి రెడ్యా,వయస్సు 29 సంవత్సరాలు,వృత్తి డ్రైవర్, గ్రామం నునావత్ తండా, పిఎ పల్లి మండలం, నల్గొండ జిల్లా అని వెల్లడించారు. హనుమాన్ జంక్షన్, ఎన్టీఆర్ కృష్ణా జిల్లా నుంచి తాను పశువులను కొనుగోలు చేసి హైదరాబాద్కు తరలిస్తున్నట్లు తెలిపాడు. దాదాపు 72 పశువులు జీయగూడ పశువుల పాకకు పశువులను పంపించామని, కేసు నమోదు చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలియజేశారు.

## ఘనంగా పున్నా కైలాష్ నేత జన్మదిన వేడుకలు



సంస్థాన్ నారాయణపురం జూన్10(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోనీ స్థానిక ప్రభుత్వ హాస్పటల్ లో కైలాష్ నేత వీరాభిమాని కైసర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కీలక పాత్ర పోషించిన ఉస్మానియ యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకుడు మునుగోడు ముద్దు బిడ్డ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్నా కైలాష్ నేత జన్మదిన వేడుకలు ఘనంగా చేశారు.అనంతరం కేకు కట్ చేసి హాస్పటల్ లో ఉన్న రోగులకు మరియు హాస్పటల్ సిబ్బందికి పండ్లు పంపిణీ చేయడం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐఎన్టియుసి మునుగోడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పగిళ్ళ నరేష్,%ంఎ% సెల్ మండల నాయకుడు గోపాల్,మాజీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అందె నరేష్, మహమ్మద్ అబ్బు, రాజు,అనిల్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల బతుకు భరోసా నిరసన ర్యాలీ శాలిగౌరారం మండలం




జూన్ 10 నకిరేకల్ ( నిజం చెప్తాం ) శాలిగౌరారం మండలంలోని ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ యాడ్ నందు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ బొమ్మ దగ్గర నిరసనను తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ గ్రామీణ వైద్యులు వీపురి పరంకుశం మాట్లాడుతూ ఈ ఆర్ఎంపీ వ్యవస్థ అనేది దాదాపు 100 సంవత్సరాలు నుండి ఉన్నది మేము అందరం మధ్యతరగతికి చెందిన పేద కుటుంబాల నుండి వచ్చిన వారము ఐఎంఏ డాక్టర్ల వద్ద ఐదు నుండి ఆరు సంవత్సరాలు శిక్షణ పొందిన తర్వాతనే గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్నామని మా పరిధిని మించి మేము వైద్యం చేయటం లేదని పేద ప్రజల వద్ద డబ్బులు ఉన్నా లేకున్నా రాత్రనకా పగలనక వైద్యం సేవలు అందిస్తున్నామని ఈ మా సేవను గుర్తించి కీర్తిశేషులు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు గవర్నమెంట్ పి హెచ్ సి హాస్పిటల్ నందు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని సర్టిఫికెట్స్ తీసుకునే సమయానికి తను స్వర్గస్తులయ్యారు ఆ తర్వాత ఏ గవర్నమెంట్ మా సర్టిఫికెట్ల గురించి పట్టించుకోలేదని ఇప్పుడు ఈ అకస్మాత్తుగా దాడులు తగదని దయచేసి తక్షణమే %×హీూ చీవీజ యావీజ% దాడులను నిలిపివేయాలని కోరారు మరియు సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కమిటీ పిలుపుమేరకు సభ్యులందరూ నల్గొండ జిల్లా సుశ్రుత గ్రామీణ వైద్యుల భవనం దగ్గరకు చేరుకొని అక్కడనుండి జిల్లాలోని 33 మండలాల గ్రామీణ వైద్యులు బైకు ర్యాలీగా కలెక్టరేట్ మరియు ఎస్పీ ఆఫీసుకు చేరుకొని వినతి పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ బాడీ తో పాటు శాలిగౌరారం గౌరవ అధ్యక్షుడు దునక వెంకన్న ధనుంజయ గౌడ్ అధ్యక్షులు మాధు వెంకన్న ఉపాధ్యక్షుడలు జే మహేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ ప్రధాన కార్యదర్శి నరసింహా చారి కోశాధికారి వెంకట్ నర్సయ్య శీలం శంకర్ దామోదర శ్రీను మరియు గ్రామీణ వైద్య మిత్రులు పాల్గొన్నారు

## పూలే అంబేడ్కర్ ఆశయ సాధన కోసం పాటుపడతా



**బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్**

**రాజాపేట లో ఘనంగా బీసీ నేత జన్మదిన వేడుకలు**

రాజాపేట,జూన్10(నిజంచెపుతాం)గత రెండు దశాబ్దాలుగా విద్యార్థి,నిరుద్యోగుల సమస్యలపై,బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా సోమవారం రాజపేట మండల కేంద్రంలోని గాంధీ కూడలి వద్ద బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు పూలే అంబేడ్కర్ ఆశయ సాధన కోసం పాటుపడతానన్నారు.ఈ దేశంలో సామాజిక అంతరాలు పోయి సమ సమాజ నిర్మాణం జరగాలన్నదే నా జీవిత లక్ష్యం అన్నారు.నాకు జన్మనిచ్చిన ఈ నేలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల,రాజకీయపక్షాల నాయకులు ఊట్కూరి అశోక్ గౌడ్,మోత్కుపల్లి ప్రవీణ్ ,హిమ్మత్ సింగ్, సట్టుతిరుమలేష్,వస్పరి సుధాకర్, రేగు సిద్ధులు,జన్నే సిద్ధులు,భూపతి శ్రీనివాస్,నరుండ్ల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ టేకుమట్ల నగేష్

సంస్థాన్ నారాయణపురం జూన్10(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ టేకుమట్ల నగేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి అంటే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని,గత ప్రభుత్వం చేసిన తప్పులకు ఎదురు నిలబడ్డ ఒకే ఒక్క వ్యక్తి రాజగోపాల్ రెడ్డి,భువనగిరి నియోజకవర్గం నుండి చామల కిరణ్ కుమార్ రెడ్డిని ముందుండి భారీ మెజారిటీతో గెలిపించిన నాయకుడని తెలిపారు.త్వరలో ఏర్పడే మంత్రివర్గంలో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పున్న కైలాష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అశోక్ యాదవ్



సంస్థాన్ నారాయణపురం జూన్ 10 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గం ముద్దుబిడ్డ పున్న కైలాష్ నేత జన్మదిన సందర్భంగా ఆయన నివాసంలో యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల లోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన అభిమాని ఓ.బి.సి జిల్లా సంయుక్త కార్యదర్శి దంటికి అశోక్ యాదవ్ కలిసి శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నేతగా తెలంగాణ పోరాటంలో తన వంతుగా కృషి చేసిన ఉన్న కైలాష్ నేతకు ఇంకా భవిషత్తు లో మంచి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

## గ్రామీణ వైద్యులపై తనిఖీలు ఆపాలి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్




ఆత్మకూర్(ఎం) జూన్ 10 (నిజం చెపుతాం) మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామాలల్లో 24 గంటలు ప్రజల ఆరోగ్యమే బాధ్యతగా పెట్టుకొని నిత్యం వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులపై నేషనల్ మెడికల్ కౌన్సిల్ స్టేట్ మెడికల్ కౌన్సిల్ పేరిట తనిఖీలు దాడులు చేయడాన్ని మండల సమావేశం సాక్షిగా ఖండిస్తున్నామని అన్నారు ఇప్పటికే పలు చోట్ల తనిఖీల పేరిట క్లినిక్ లను సీజ్ చేయడం కేసులు పెట్టడం జరిగింది అని అన్నారు పెట్టిన కేసులను కొట్టివేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు రాష్ట్రంలో జరుగుతున్న ఈ దాడులతో భయభ్రాంతులకు గురైతున్న గ్రామీణ వైద్యుల కుటుంబాలకు ఏమి జరిగిన ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి ఎల్ నారాయణ గౌడ్ ,సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల కోశాధికారి గడ్డం అశోక్ ,సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రచార కార్యదర్శి గుర్రం మల్లేష్ ,సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల నాయకులు అంజిరెడ్డి శ్రీనివాస్,మచ్చగిరి , నాగరాజు,శ్రీనివాస్ , నరేందర్ దేవదాస్, నర్సింహ,శ్యామ్, బాల గంగాధర్ మధు నరహరి స్వామి తదితరులు పాల్గొన్నారు .

## హరీష్ రావు సమక్షంలో జన్మదిన వేడుకలు చేసుకున్న వీరాభిమాని మహిపాల్



సంస్థాన్ నారాయణ పురం జూన్10 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో జన్మదిన వేడుకలను జరుపుకున్న నారాయణపురం గ్రామానికి చెందిన హరీష్ రావు వీరాభిమాని చిలువేరు మహిపాల్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన అభిమాన నాయకుడు హరీష్ రావు ముందు తన మిత్రులతో జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. నర్ర ప్రశాంత్ రెడ్డి,కడారి వినయ్,రాకేష్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ప్రమాణ స్వీకారం సందర్భంగా రాజపేటలో బిజెపి శ్రేణుల సంబరాలు



రాజపేట,జూన్10(నిజంచెపుతాం)

భారత ప్రధానమంత్రి గా నరేంద్రమోదీ మూడవ సారి ఆదివారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా రాజపేట గాంధీ చౌరస్తా లో వేడుకలు చేసారు.తెలంగాణలో ఎంపీగా గెలిచిన గంగాపురం కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు కేంద్ర మంత్రి పదవి కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ ఘనంగా సంబరాలు చేసారు.స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా కాల్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్,మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు,మాజీ మండల అధ్యక్షులు బాల్ రెడ్డి,గండ్ల నర్సింగ రావు,భూక్య శ్రీను నాయక్, చల్మనపల్లి లక్ష్మణ్,సిద్ధులు,చిగుళ్ల బీరయ్య,బిర్రు సురేష్,దిడ్డి సత్యనారాయణ,కోయ మధు,సట్టు రవీందర్, సంగం మధు,సంగం వేణు,శ్రీహరి,సదబోయిన శంకర్,పూస రాజు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చెర్పించాలి

ఆలేరు జూన్ 10 (నిజం చెపుతాం)జూన్ 6వ తేది నుండి నుండి 13వ తేదీ వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని గొలనుకొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పాఠశాల మరియు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మారుపల్లి జ్యోతి,కమిటీ సభ్యులు గౌసియా,జానీ,గ్రామ పెద్దలు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పచ్చిపాల మల్లయ్య,పిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యా బృందం పాల్గొన్నారు.

## ఘనంగా రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ జన్మదిన వేడుకలు



రాజాపేట,జూన్10(నిజంచెపుతాం)

రాజపేట మండల కేంద్రానికి చెందిన రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన నివాస గృహంలో పలువురు నాయకులు,ప్రజాప్రతినిధులు,జర్నలిస్టులు, అభిమానులు,వివిధ పార్టీల పెద్దలు శాలువా పూలమాలతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు.కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు.

## అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ తరలింపును వెంటనే నిలిపివేయాలి



ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 10(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ తరలింపును వెంటనే నిలిపివేయాలని భారత జాతీయ విద్యార్థి సంఘం ఎన్.ఎస్.యు.ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి జగన్ మోహన్ ప్రసాద్ గారికి ఇట్టి విషయమై వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మంగ ప్రవీణ్ మాట్లాడుతూ.. అర్బన్ ప్రాంతంలో కొనసాగించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ని అందులో పని చేస్తున్న కొంతమంది సిబ్బంది యొక్క స్వార్థ ప్రయోజనాల కోసం గత ప్రభుత్వ సిఫారసు మేరకు తరలింపును చేపట్టడం అసమంజసమని అన్ని విధాల విద్యార్థులకు సిబ్బందికి సౌకర్యంగా ఉండే జిల్లా కేంద్రంలోని ఈ పాఠశాలను నిర్వహించాలని అన్నారు, అధికారులు,జిల్లా కలెక్టర్ సంబంధిత డీఈఓ వెంటనే స్పందించి తరలింపును నిలుపుదల చేయాలని కోరారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## నిధులు తక్షణమే
## యాలి



గిరిరావు
ం
న రైతుల పెట్టుబడులకు రాష్ట్ర
ంటనే అమలు చేయాలని సిపిఎం
యాదగిరిరావు కోరారు సోమవారం
గస్తుల భవనంలో పార్టీ రాజకీయ
ఆయన మాట్లాడుతూ వర్షాకాలం
కొనుగోలు చేసుకొనుటకు ప్రభుత్వ
వెంటనే అమలు చేసి రైతులను
అందించే విత్తనాలను సొసైటీలలో
డీల ద్వారా విత్తనాలు రైతులకు
ందజేయాలని కోరారు రెండు లక్షల
గస్టు 15లోగా ఇవ్వాలని కోరారు
లను అమలు చేయుటకు అర్హత
ంటనే ఇచ్చి ఇంటి స్థలాలు ఇల్లు
లని కోరారు ఇన్ని రోజులు ఎన్నికల
సంక్షేమ పథకాలను కొనసాగించి
ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ
శంకర్ రెడ్డి మండల కార్యదర్శిలు
దేవరాజు ముత్తయ్య శ్రీనివాస్ రెడ్డి
పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## రమ్మతులకై
## ు చేయండి

ండ్

జూర్నగర్ జూన్ 10 (నిజం
ం)
వ్యాప్తంగా ఉన్న సుమారు 400
బీసీ హాస్టళ్ల మరంమ్మత్తులకై 20
రూపాయల నిధులు విడుదల
ని బీసీ హక్కుల సాధన సమితి

# దళిత ఎమ్మెల్యే చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారు

నియోజవర్గ మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య మాదిగ

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 10 నిజం చెపుతాం

తుంగతుర్తి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు గారికి రోజురోజుకు పెరుగుతున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక కొంతమంది కాంగ్రెస్ పార్టీలో ఉండి కోవర్టు గా బిఆర్ఎస్ పార్టీకి పనిచేస్తున్న వ్యక్తులు ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేయడం తగదని నియోజకవర్గ మీడియా ఇంచార్జ్ కందుకూరి లక్ష్మయ్య మాదిగ అన్నారుశాలిగౌరారం మండలం లోని వంగమర్తి, ఇటుకుల పాడు మూసి వాగు నుండి ఇసుక ప్రభుత్వం అనుమతితోనే యాదాద్రి థర్మల్ ప్లాంట్ ఖమ్మం మున్నేరు వాగ్ సేఫ్టీ వాల్ నిర్మాణానికి కావలసిన ఇసుకను తుంగతుర్తి నియోజకవర్గం నుంచి ఇసుక తరలి వెళ్తున్నట్లు స్వయంగా జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన మీడియా ముఖ్యంగా గౌరవ ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడగా వివరణ ఇచ్చారన్నారు.

ఎమ్మెల్యే పై దుష్ప్రచారానికి పూనుకున్న వ్యక్తులు వారి విధివిధానాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది.చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీగా గెలవడం ఎమ్మెల్యే ఇష్టం లేదని చెప్పే దద్దమ్మలకు భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలలో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి గౌరవ ఎమ్మెల్యే గారు, మందుల సామేలు గారికి నాడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కంటే అదనంగా 20 వేల మెజార్టీ దాదాపు 70 వేల పైచిలుక మెజార్టీని తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే మందుల సామేలు దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే ఉద్యమకారుడు ,ప్రజా నాయకుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండే ప్రజా నాయకుడిని పట్టుకుని ఇష్టానుసారంగా మాట్లాడుతున్న వ్యక్తులు

ఎమ్మెల్యే విమర్శిస్తే పెద్ద నాయకులం అవుతాం అనుకోవడం భ్రమ తప్ప వేరేది లేదు. దళిత ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కుట్రకు తరలింపడం తప్పు వేరే ఉద్దేశం లేదనేది ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉంది.బిఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని అంటూ చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. బిఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి ఎక్కడ కూడా ప్రాధాన్యత అనేది లేదు అంత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను అందర్నీ సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తున్నారు.పాత, కొత్త తేడా లేకుండా ఎమ్మెల్యే పనిచేస్తున్నారు.

తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ఎక్కడనైనా బిఆర్ఎస్ నుంచి వచ్చిన వారు ప్రధాన బాధ్యతలను ఎమ్మెల్యే అప్పచెప్పిన దాఖలాలు లేవు. అన్ని మండల శాఖ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు అంతా కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులే బాధ్యతలను చేపట్టి అందరిని సమన్వయం చేసుకొని తుంగతుర్తి అభివృద్ధికి ఎమ్మెల్యే నాయకత్వంలో దోహదపడుతున్నారు.

పాత కొత్త తేడా లేకుండా అందర్నీ సమన్వయం చేసుకొని తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న గౌరవ ఎమ్మెల్యే మందుల సామేలు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండిస్తున్నాం.

అనుచిత వ్యాఖ్యలు చేసే వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారు.

నారగోని అంజయ్య బిక్కేరు వాగు నుంచి ఆయన చేసే ఇసుక దందా నిలిపివేయడంతో ఇదంతా తెరపైకి తీసుకువచ్చి రాద్ధాంతం చేయడం తప్ప మరొకటి లేదు ఎమ్మెల్యే గారిని విమర్శించడం వల్ల పెద్ద నాయకులం అవుతామని భ్రమలో ఉండి ఎమ్మెల్యే పనిగట్టుకుని అసత్యమైన ఆరోపణలను చేస్తున్నారు.

గౌరవ ఎమ్మెల్యే బిక్కేరు వాగు నుంచి ఇసుక వెళ్లకుండా గతంలో చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో బిక్కెర్లోకి వేసిన రోడ్డు సైతం తొలగించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు అండగా ఉంటున్న గౌరవ ఎమ్మెల్యే గారిపై అంజయ్య స్వయ ప్రయోజనాల కోసం అసత్య ఆరోపణలు తప్ప నారగోని అంజయ్య కు ఇసుక దందా చేసే అవకాశం ఇస్తే ఇలాంటి ఆరోపణలు చేసేవాడు కాదు. ఇక్కడ నుండి ఇసుక బందు కావడమే అంజయ్య చేస్తున్న ఆరోపణలు తప్ప మరొకటి కాదని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఎంపీ చివరికి ఎమ్మెల్సీ స్థానం

## ఎన్నికల కోడు ముగిం
## దరఖాస్తుల లో



పెన్ పహాడ్ జూన్ 10 నిజం చెప్పుతాం:
పెన్ పహాడ్ మండల కేంద్రంలో మండల
ముగియటంతో ప్రజా పాలన కార్యక్రమం
చేసుకున్న వారి దరఖాస్తు లోపాలను సవర
గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యు
సిలిండర్, 500 కు గ్యాస్ సిలిండర్ పై
కార్యక్రమం జరుగుతున్నది సోమవారం మం
మండల ప్రజాపరిషత్ కార్యాలయం సిబ్బం
చేసినారు ఈ కార్యక్రమంలో సీనియర్ అ
ఏలేటి మహేష్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఎ

## కోదాడ హుజూర్నగర్ ని
## ఇరిగేషన్ స్కీమ్స్ పై సమీ



మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రె
జిల్లా కలెక్టర్ వెంకట్రావు–

కోదాడ,జూన్10(నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని గుడికుంట్ల అప్పయ
నియోజకవర్గాల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పై
మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉ

## అవధూత మఠం నూతన కమిటీ ఎన్నిక



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 10 (నిజం చెపుతాం) జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ లో గల సద్గురు అవధూత నరసింహ స్వామి మఠం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు సద్గురు అవధూత నరసింహస్వామి మఠంఅభివృద్ధికి సైనికునిలా నిరంతరంపనిచేసి నిస్వార్ధ సేవలు అందిస్తానని చిన్న పెద్ద తార తమ్య బేధం చూపకుండా అందరి సూచనలతో మఠం అభివృద్ధి చేస్తా నని గురువు సేవా చేయడం తన బాగ్యంగా స్వీకరిస్తానని నూతనంగా ఎన్నికైన మఠం కమిటీ అధ్యక్షుడు చింత జయప్రకాశ్ అన్నారు. ఆదివారం సద్గురు అవధూత స్వామి మఠంలో మఠం నూతన కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా చింత జయప్రష్ ఉపాధ్యక్షునిగా రామకృష్ణ కళ్యాణి, ప్రధాన కార్యదర్శి బాల్ చందర్ నాల్వార్, సహాయ కార్యదర్శి కిరణ్ లాండ్గే, కోశాది కారిగా అమిత్ కళ్యాణి తో పాటు 25మంది సభ్యులతో పాటు గౌరవ సలహా సభ్యులుగా దేవదత్త డగే, తిప్పణకళ్యాణి, కృష్ణ మోడిగి, అమర్ నాథ్ కళ్యాణి, సంగ నర్సిములు లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులచెత దత్తాత్రేయ చిల్లాల్ ప్రమాణ స్వీకారం చేయించారు.

## కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 10 (నిజం చెపుతాం) నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కల్హేర్ మండలం కృష్ణాపూర్ మొదలకుంట తండా కు చెందిన రాము నాయక్ కు కరెంట్ షాట్ తగిలిన విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చి వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన లిగౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు ఖేడ్ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీద్, మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షట్కర్, కోషన్స్ సభ్యులు నాయక్, పట్టణాధ్యక్షుడు నగేష్ సేట్, నాయకులు తండా ప్రజలు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కొరకై జగిత్యాల కలెక్టర్ కి వినతి



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 10 (నిజం చెబుతాం): జగిత్యాల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో పట్టణ మాదిగ యువజన సేవ సంఘం ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కొరకై జగిత్యాల జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో మరియు పరిసరాల ప్రాంతంలో ఒక్క బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కేటాయించకపోవడం పోవడంతో దాదాపు 15 నుడి 30 కిలోమీటర్ల దూరంలో పాఠశాలలు ఉండడంతో పట్టణ విద్యార్థులకు ప్రయాణ సౌకర్యం భారంగా మారిందని యధావిధిగా పట్టణ కేంద్రంలోని పాఠశాలలో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉంటుందని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు అయితే పట్టణ కేంద్రంలో చాలావరకు కార్పెట్ ప్రైవేట్ స్కూలు ఉన్నా కూడా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కొరకు ఒక్కరు కూడా ముందుకు రాక పోవడంతో స్కూల్లో ఏర్పాటు చేయలేదని అధికారులు చెప్పారు అని అన్నారు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి స్కూల్స్ ఏర్పాటు కొరకై కృషి చేస్తామని అధికారులు అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న ప్రైవేట్ స్కూళ్ల పై తక్షణమే అధికారులు చర్యలు చేపట్టి విద్య హక్కు చట్టాన్ని కాపాడవలసింది గా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘం అధ్యక్షుడు బొల్లరపు రమేష్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు బొల్లారపు దివాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీను(జగన్),కులపెద్ద చిర్ర లక్ష్మణ్ ,సతీష్ ,శంకర్ ,భీమయ్య, రాజబాబు ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోరు మోటార్ ను పరిశీలించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 10(నిజం చెపుతాం) జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం సంగేమ్ గ్రామంలోని వడ్డెర కాలనీలో నీటి ఎద్దడి ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంజూరైన నిధులతో నిర్మించిన బోరు బావి మోటారు ను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పరిశీలించారు. జువ్వాడి కృష్ణారావు స్థానిక కాలనీ మహిళలతో మాట్లాడుతూ కాలనీవాసులందరూ కూడా నీటిని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. స్థానిక వడ్డెర కాలనీమహిళలు మాట్లాడుతూ తాము పడుతున్న బాధలను గుర్తించి నిదులు మంజూరు కి కృషి చేసిన జువ్వాడి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు .అనంతరం గ్రామస్తులు కృష్ణారావు ను ఘనంగా సన్మానించారు.అనంతరం జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయుడు మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాజోజీ భూమయ్య కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా ద్వాదశ దినకర్మ నిర్వహించగా కోరుట్ల పట్టణంలోని ఆదర్శ నగర్ లో నివాసముంటున్న భూమయ్య గృహానికి వెళ్లి మృతుడు రాకేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి, రామచంద రావు,శంకర్ గౌడ్,ముంజ రాజా గౌడ్, తీగల మహేష్ భర్త తుకారాం,బల్ల కొండ నవీన్,సంపత్తి మహేష్,గొల్ల దేవయ్య,రంగు శంకర్,తుదిగేని రాజేందర్,తుదిగేని అఖిల్ తదితరులు ఉన్నారు.

## వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- కార్పొరేటర్ బన్నాల**
**- జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 10,( నిజం న్యూస్ )వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పేర్కొన్నారుఈ మేరకు సోమవారం చిల్కానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో జిహెచ్ఎంసి, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ వివిధ శాఖ అధికారులతో మాట్లాడుతూ వర్షాకాలంలో అధికంగా డ్రైనేజ్ సమస్యలు వస్తున్నాయని మంచి నీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని, రోడ్ల పైన వర్షం నీరు నిలువ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎలమండలి అధికారులను ఆదేశించడం జరిగిందిఅదేవిధంగా విద్యుత్ శాఖ వారు ముందస్తు విద్యుత్ తీగల కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను గుర్తించి తొలగించాల్సిందిగా సూచించడం జరిగింది, అదేవిధంగా తొలగించిన కొమ్మలను ఎటువంటి జాప్యం చేయకుండా వెనువెంటనే తొలగించాల్సిందిగా ఆదేశించడం జరిగింది జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం వారికి నాలా పూడికతీత పనులను వెంటనే పూర్తి అయ్యే విధంగా చూడాలని కోరడం జరిగింది.లిఅదేవిధంగా ఎన్నికల కోడ్ వల్ల ఆలస్యమైన పనులను కాంట్రాక్టర్లతో సంప్రదించి వెంటనే పనులు మొదలుపెట్టే విధంగా చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది. శానిటేషన్ డిపార్మెంట్ వారు గార్బేజ్ నిలువలు ఎప్పటికప్పుడు తొలగించాల్సిందిగా ఎప్పటికప్పుడు గార్బేజ్ స్థావరాల్లో తరచూ బ్లీచింగ్ చేయాల్సిందిగా కోరడం జరిగిందికార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ నిఖిల్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్, జలమండలి అధికారులు డీజీఎం రజనీకాంత్, ఏజీఎం లు సత్యనారాయణ, అసిఫ్ అలీ, శానిటేషన్ డిఈ చందన, సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి,విద్యుత్ అధికారులు ఏఈ నిఖిల్, లైన్మెన్ బాలచందర్ మొదలగు వారు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు




నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 10 (జిల్లా ప్రతినిధి) జిల్లా కేంద్రంలో నరేంద్ర మోడీ 3.0 స్వీకారోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపేట పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సత్యనారాయణ చౌరస్తాలో ఘనంగా విజయోత్సవాలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య ఆధ్వర్యంలో చౌరస్తాలో కార్యక్రమాన్ని ప్రారంభించగా ప్రముఖ చిత్రకారుడు సీతు ఆర్టిస్ట్ చేసిన కుంచెలు నరేంద్ర మోడీ బొమ్మను రాష్ట్ర నాయకుడు నాగు రావు నామాజి ఆవిష్కరిం చారు. బిజెపి జిల్లా నాయకులు బాణాసంచా కాల్చి పేల్చి మిఠాయిలను పంపిణీ చేశారు. సందర్భంగా నగురావు నామాజీ మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన భారత ప్రధాని నరేంద్ర మోడీ జవహర్లాల్ నెహ్రూ రికార్డును సమము చేసి ముచ్చటగా మూడోసారి మోడీ ప్రమాణ స్వీకారం చేశారన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను కూడా అధికమించి భారీ మెజార్టీతో ఎన్డీఏ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినందుకు దీనికి కారణభూతులైన భాజపా కార్యకర్తలు దీన్ని పూర్తిగా ఆస్వాదించాలని ఈ సందర్భంగా ఓట్లేసిన బూతులవారీగా ఓటర్లను ప్రజలను మరింత దగ్గర తీసుకొని వారి సమస్యల సాధన కొరకు పనిచేసి రాబోయే స్థానిక పంచాయతీ, మున్సిపాలిటీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి భారీ విజయాన్ని చేకూర్చాలని భాజపా జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు నామాజి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ జీకే నర్సింహులు యాదవ్, కోశాధికారి బిల్డర్ వెంకటరములు , కౌన్సిలర్ రమేష్, దళిత మోర్చా రాష్ట్ర నాయకు డు విజయకుమార్, రైతు నాయకులు అనంతరెడ్డి, వెంకట్ నారాయణ చలపతి, లక్ష్మీకాంత్ ఎల్ఐసి, సంతోష్ కుమార్, జంగం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ తరలివెళ్లిన సివిల్ సప్లై హమాలీలు



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జూన్ 10 (నిజం చెపుతాం న్యూస్) సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించాలని ఈరోజు సోమవారం నాడు బాన్సువాడ సివిల్ సప్లై హామీలు చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. దీనిని ఉద్దేశించి ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీల ఎగుమతి దిగుమతి హమాలి రేట్లు పెంచాలని, సొంత గోదాములు నిర్మించాలని, పని భద్రత కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్. లతో హైదరాబాద్ సివిల్ సప్లై భవన్ ముందు జరిగే ధర్నాకు హమాలీలు తరలి వెళ్లారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోకొత్త సాయిలు,భూమయ్య, పుట్టి సాయిలు,గంపల సాయిలు,హనుమాన్లు,రాపర్తి సాయిలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం, పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకటరెడ్డి






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 10,( నిజం న్యూస్)ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ త్రిలేశ్వర్ రావు కలిసి ప్రారంభించి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజా వాణిలో వచ్చే సమస్యలనుఎప్పటికప్పుడు పరిష్కరించడమే ధ్యేయంగా తాము పనిచేస్తామన్నారు. సుమారు 32 అర్జీలు అందాయని పలు సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు మిగిలిన వాటిని ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జ్యోతి,ఏఈ బిక్షపతి, టిపిఓ అలీ పాష, ఎలక్ట్రికల్ ఏఈ హరినాథ్, జలమండలి వెంకటేష్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ పాల్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జనసభ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పట్లోళ్ళ సంజీవ రెడ్డి




- మాదిగలకు 12% రిజర్వేషన్స్ కొరకై మాదిగల జన సభ నారాయణఖేడ్ శాసన సభ్యులు శ్రీ పట్లోల సంజీవ రెడ్డి గారి స్వగృహములో వారి చేతుల మీదుగా ఆదివారం నాడు మాదిగ జన సభ పోస్టర్ ను ఆవిష్కరించడం చేయడము జరిగినది. మాదిగ %జీూజ% వ్యవస్థాపకులు శ్రీ డా. పిడమర్తి రవి గారు తలపెట్టిన మాదిగలకు 12% రిజర్వేషన్స్ కొరకై మాదిగల జన సభ ఈనెల 15 శనివారం నాడు సాయంత్రం నారాయణఖేడ్ పట్టణములోని మున్సిప్ కోర్ట్ వెనుకల గల యస్సీ కాలనీలో నిర్వహించడము జరిగితుంది కావున మాదిగల తమ ఆస్తిత్వం కోసం జరిపే ఈ పోరాటంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మాదిగ యువకులు మేధావులు రాజకీయ నాయకులూ అధిక సంఖ్యలో తరలివచ్చి మాదిగల జన సభను విజయవంతం చేయగలరని మాదిగ జే.ఎ.సి(%జీూజ%) నియోజక వర్గం ఇంచార్జ్ పగిడిపల్లి రమేష్ తెలిపారు. ఇట్టి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మెన్ శ్రీ దారం శంకర్ సెట్ గారు 8వ వార్డు కౌన్సిలర్ శ్రీ బి నర్సిములు గారు సద్దాం గారు మాదిగ నాయకులూ మనోహర్ కిరణ్ కుమార్ సుకుమార్ రాములు మోసెస్, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్

## మాల్స్ దుకాణాల ఎదుట రోడ్లపై అడ్డగోలు పార్కింగ్ తో జనం అవస్థలు

**- ట్రాఫిక్ పోలీస్ అధికారులు దృష్టి సారించాలి**
**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 10.( నిజం న్యూస్ )ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో వ్యాపార సముదాయాలు(మాల్స్) దుకాణాల ఎదుట కొనుగోలుదారులు రోడ్లపై వాహనాలను అడ్డగోలుగా పార్కింగ్ చేయడం మూలంగా అంబులెన్స్ లు సైతం ట్రాఫిక్ చక్రబంధంలో ఇరుకుంటున్నాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.జనాలు పాదచారులు అవస్థలు పడకుండా ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ పై నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.సోమవారం రోజు కుషాయిగూడ పోచమ్మ గుడి నుంచి డీమార్ట్ శివ సాయి నగర్ వాసవి శివనగర్ రహదారిలో స్థానికులు, ట్రాఫిక్ పోలీసులతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయిలో కాలినడకన పర్యటించి ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించడం జరిగింది.వీకెండ్స్ సెలవు దినాలలో ఉదయం సాయంత్రం వేళల్లో కుషాయిగూడ పోచమ్మ గుడి డి మార్ట్ వాసవి శివ నగర్ దారిలో వాహనాలను రోడ్డుకు ఇరువైపులా అడ్డగోలుగా పార్కింగ్ చేస్తున్నారని గుర్తించారు. దీంతోపోచమ్మ గుడి డిమార్ట్ వరకు 200 మీటర్ల దారిలో రాకపోకలకు అరగంట పైనే సమయం పడుతుండగా పాదచారులు అడుగు తీసి నడవలేని స్థితి ఏర్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, కుషాయిగూడ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మల్లేష్, చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు నాయకులు ఎంపల్లి పద్మారెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, నాగేశ్వరరావు, కనకరాజు గౌడ్, నరసింహారెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి, కనకయ్య, గంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ను తెలంగాణ భవన్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 10,( నిజం న్యూస్) కేంద్ర మంత్రిగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్%ఎ% ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మల్కాజ్గిరి ఎంపీ మాజీ మంత్రివర్యులు ఈటల రాజేందర్ , మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు తో కలిసి రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోంగల్ల బాలేష్ గారు తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీలో పార్లమెంట్ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కక్కిరేని హరీష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 10,( నిజం న్యూస్ ) భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ ఢిల్లీలోని తెలంగాణ పార్లమెంట్ సభ్యులను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలో వచ్చిందని ఇక తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తామని తెలిపారు తెలంగాణ మంత్రులు గంగాపురం కిషన్ రెడ్డి కి బండి సంజయ్ కుమార్ ని కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా అన్నదానం



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 10(నిజం చెపుతాం)జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్ర శేఖర్ జన్మదినం సందర్భంగా పట్టణ పాత్రికేయుల ఆధ్వర్యంలో కోరుట్ల సేవాదళ్ సహకారంతో పట్టణంలోని నిరుపేద చిన్నారులకు ఒకపూట భోజనం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గంగుల రాంగోపాల్,మహమ్మద్ సాజిద్ అలీ,సలావుద్దీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జానిల్,కిషన్,సేవాదళ్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు,సభ్యులు మనోజ్,బన్నీ,ఆకాశ్,శ్రీజన్,చోటు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలన

నిజం చెబుతా న్యూస్ సత్తుపల్లి కాంసెన్సీ10: 6:2024 నా తల్లాడ మండలం గూడూరు గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలన చేసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ ఇంచార్జ్ తేల్లూరి చిన్న ఏసు



## వేసవి శిక్షణ శిబిరంలో ఫుట్ బాల్ క్యాంపులో అద్భుత ప్రతిభ కనబరిచి విన్నర్ గా నిలిచిన ఉజ్వల్ టీం





భద్రాచలం జూన్ 10 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం భద్రాచలంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో మే 1 నుండి జూన్ 10 వరకు 40 రోజులపాటు కోచ్ లు మల్లాడ విక్రం,ఎల్ పవన్, సందీప్, ఈ క్యాంపులో శిక్షణ ఇవ్వడమే కాకుండా వాళ్లకు ఫ్రెండ్లీ మ్యాచ్లు పెట్టి వాళ్లకు మెడల్స్ షీల్డ్, సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరిగింది. నిర్వహించిన మ్యాచుల్లో 6 జట్లు తలపడగా, 6 జట్లతో పోటీపడి విన్నర్స్ గా ఉజ్వల్ టీం నిలిచింది. ఈ ఉజ్వల్ టీం లోని సభ్యులు, గొంగడి సాహిత్ రెడ్డి, దుర్విన్, రుత్విక్, మన్మంత్, హస్మత్, నితిన్ నివాస్, సుశాల్, వీరందరూ ఆటోలో మెరుగైన ప్రతిభను చూపడం వలన విన్నర్స్ గా రాణించారు. వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ, క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, మరియు క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి. అంతేకాకుండా క్రీడలలో మెరుగైన ప్రతిఫలం పెంపొందించుకొని తద్వారా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలను సంపాదించాలని, క్రీడాకారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, బోల్ల వెంకటేశ్వర్లు స్కూల్ హెడ్మాస్టర్ నరసాపురం ఎస్ జి ఎఫ్ ట్రాఫిక్ ఏఎస్ఐ శ్రీనివాస్,ఫుట్ బాల్ కోచ్లు,క్రీడాకారులు,మరియు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నేరేడు పండ్లతో ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు



భద్రాచలం జూన్ 10 నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నేరేడు పండ్లు ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.దంత సమస్యలతో బాధపడేవారికి ఇవి ఔషధంలా పనిచేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతాయి. బరువు తగ్గడంలో తోడ్పడుతాయి. ఇవి చర్మ ఆరోగ్యానికి మంచివి. నోటిలో పుండ్లను నయం చేయడంతో పాటు నోటి అల్సర్లను నివారించడంలో సహాయపడుతాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయని తెలిపారు.

## ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలి

**– ఆసుపత్రి సమస్యల పై ఐద్వా డివైఎఫ్ఐ.సర్వే**



భద్రాచలం జూన్ 10 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం ఐద్వా డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సమస్యలపై సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా సీతాలక్ష్మి సతీష్ బాబులు మాట్లాడుతూనాలుగు రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్నటువంటి అతి పెద్ద ఏరియా హాస్పిటల్ లో 76 మంది డాక్టర్స్ ఉండాలి కానీ ప్రస్తుతం 17 మంది డాక్టర్స్ మాత్రమే ఉన్నారని అన్నారు ఏజెన్సీ కేంద్రమైన ప్రభుత్వ ఏరియా హాస్పటల్లో 17 మంది డాక్టర్స్ సరిపోవటం లేదు ముఖ్యంగా మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డెలివరీకి వచ్చిన మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం గైనకాలజిస్ట్ డాక్టర్ ఒక్కరూ మాత్రమే ఉన్నారని ,ఆ డాక్టర్ ప్రస్తుతం ఉదయం మాత్రమే హాస్పటల్లో ఉంటున్నారని నైటు వచ్చిన డెలివరీ మహిళలు చాలా ఇబ్బందులకి గురి అవుతున్నారని ఆరోపించారు.డెలివరీకి వచ్చిన మహిళలను కొత్తగూడెం దగ్గర ఉన్నటువంటి రామవరం గవర్నమెంట్ హాస్పిటల్ కి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పురిటి నొప్పులతో బాధపడే గర్భిణీ మహిళలు అక్కడికి వెళ్లాలంటే ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. అదేవిధంగా వర్షాకాలం జ్వరాల సీజన్ ముఖ్యంగా డెంగ్యూ ,మలేరియా లాంటి విషపు జ్వరాలకు సీజన్. ఈ సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో వెంటనే ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరతను తీర్చి సరిపోను సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందించి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సమస్యలను పరిష్కరించకపోతే మహిళా సంఘం డివైఎఫ్ఐ తో పాటు ఇతర ప్రజాతంత్ర సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి ,జిల్లా నాయకురాలు ఎన్ లీలావతి, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు, మాజీ టౌన్ నాయకులు సంతోష్ కుమార్ ,ఐద్వా ఆఫీసు బెర్రర్స్ రాదా, టౌన్ కమిటీ సభ్యులు డి కనక శ్రీ, నాగలక్ష్మి ,ఎస్కే ఆలీమా, వై పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు

## వరుస విజయాలతో అద్భుత ఫలితాలు సాధిస్తున్న షైన్ హై స్కూల్

**– కార్పొరేట్ స్థాయి విద్యకు ధీటుగా విద్య.**
**– అన్ని వర్గాల వారికి అందుబాటులో ఫీజులు.**
**– విద్యార్థుల భవిష్యత్తు మా బాధ్యత:**
**కరస్పాండెంట్ యరమల సంజీవ రెడ్డి.**




బోనకల్ జులై 10 : (నిజం చెపుతాం) నేడు చదువుకు ప్రాధాన్యత పెరిగింది. ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఎంత కష్టాన్నైనా చేసి తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి వారి జీవితాలకు బంగారు బాట వేయాలని, వారిని ఉన్నత స్థానంలో చూడాలని కలలు కంటున్నారు. వేసవికాలం సెలవులు ముగియగానే ప్రతి ఒక్కరి ఇంట్లో పిల్లల చదువు గురించి చర్చ మొదలవుతుంది. పిల్లల్ని ఏ స్కూల్లో చేర్పించాలి ఎక్కడ చదువు మంచిగా ఉంటుంది ఫీజులు ఏ స్కూల్ లో తక్కువ ఉన్నాయి అంటూ చుట్టుపక్కల వారితో చర్చలు మొదలవుతాయి. జూన్ 12వ తారీకు నుండి పాఠశాలలు పున ప్రారంభమవుతున్న సందర్భంలో బోనకల్ మండల పరిసర ప్రాంత గ్రామలలోని పాఠశాల విద్యార్థుల కోసం అతి తక్కువ ఫీజులతో మండల కేంద్రంలో షైన్ హై స్కూల్ అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్యను అందిస్తుంది.షైన్ హై స్కూల్ గురించి కరస్పాండెంట్ యరమల సంజీవరెడ్డి మాట్లాడుతూ గతంలో కొంతమంది తల్లిదండ్రులు వారి పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్య కోసం దూర ప్రాంతాలకు పంపించడంతో పలు ఇబ్బందులు పడేవారని అలాంటి వారి ని దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రంలో షైన్ హై స్కూల్ ను నడుపుతున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం విశాలమైన తరగతి గదులతో పాటు విద్యార్థులకు ఆటస్థలం, కంప్యూటర్ పరిజ్ఞానం. సైన్స్ ల్యాబ్ డాన్స్ క్లాసులు కూడా నడుపుతున్నట్టు తెలిపారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో గత మూడు సంవత్సరాల నుండి ఉత్తమ ఫలితాలు సాధిస్తూ మండలంలో ఫస్ట్ ర్యాంకులు సాధిస్తున్నట్లు తెలిపారు దూరప్రాంతాల వారికి హాస్టల్ వసతి కూడా కలదని అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా ఫీజులు తీసుకుంటూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత విద్యార్థులు తల్లిదండ్రులు ఉపయోగించుకోగలరు కోరారు.

## తప్పుడు లెక్కలు చూపిన... అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

**– ప్రజావాణిలో గ్రామస్తులు ఫిర్యాదు**





చర్ల జూన్ 10 (నిజం న్యూస్) ఉపాధి కార్మికుల సొమ్మును తప్పుడు లెక్కలు చూపిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మాస్ లైన్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సంబంధిత అధికారులకు ప్రజావాణి అధికారులను గొంపల్లి గ్రామ ప్రజలు కలిసి ఉపాధి హామీ పనిలో జరిగిన అవకతవకలను వివరించారు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండ కౌశిక్ మాట్లాడుతూ చర్ల మండలంలోని గొంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరిగాయని పనిచేసిన వారికి కాకుండా పనిచేయని వారికి కూడా పద్దులు వేశారని బిల్లులు చేశారని వివరించారు సుమారుగా మూడు లక్షల వరకు తప్పుడు పద్దులు వేసి డబ్బులు కాజేశారని వివరించారు ఉపాధి హామీ అధికారులు సొమ్ము ఒకరిది సోకు ఒకరిదిగా వ్యవహరిస్తున్నారని అన్నారు పని ప్రదేశంలో కార్మికుల ముందు హాజరు వేయడం లేదని పని ప్రదేశంలో తెల్ల కాగితంపై పనికి వచ్చిన ఉపాధి కార్మికులతో సంతకాలు పెట్టించుకుని అధికారులు వారి ఇంటివద్ద వారికి నచ్చిన వారికి పనికి రాని వారికి కూడా మస్టర్ కాగితంపై హాజరు వేస్తున్నారని అన్నాను లక్షలలో అవకతవకలు జరిగాయని అన్నారు ఇది జరిగి ఇప్పటికీ 15 రోజులు గడుస్తున్న తప్పు చేసిన అధికారులపై చర్ల లోని స్థానిక అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోలేదని అన్నారు కరువు పని కోసం వెళ్లిన ఉపాధి కార్మికుల కష్టాన్ని దోచుకోవాలని చూడడం అట్లాంటి అధికారుల పట్ల పై అధికారులు మెతక వైఖరి వ్యవహరించడం సరైన పద్ధతి కాదు అని అన్నారు అందుకని ఈ విషయంలో తమరు జోక్యం చేసుకొని తప్పుడు పద్దులు వేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని పనిచేయని వారికి ఖాతాలో పడ్డ డబ్బుని రికవరీ చేసి పని చేసిన కార్మికుల బ్యాంక్ అకౌంట్లో వెయ్యాలని తద్వారా ఉపాధి హామీ కార్మికులకు న్యాయం చేయాలని మళ్ళీ ఎప్పుడూ ఇట్లాంటి అవకతవకలు జరగకుండా పునరావృతంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల భవిష్యత్తులో ఈ సమస్య పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు

**స్పందించిన ప్రజావాణి అధికారులు..**

తప్పుడు పద్దులు వేసిన అధికారుల అందరినీ వారం రోజుల్లో సస్పెండ్ చేస్తామని కార్మికుల కష్టాన్ని వృధా పోనీయమని అవకతవకలు జరిగిన సొమ్మును రికవరీ చేసి ఉపాధి పని చేసిన కార్మికుల ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. ఉపాధి కార్మికులు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ చర్ల మండల నాయకులు చన్న0 మోహన్,గొంపల్లి గ్రామస్తులు పున్నారావ్,వెంకటరమణ, బాబురావు, నరసింహ మూర్తి, నగేష్, సీత, మంగవేణి, నాగమణి, శోభారాణి, సూరమ్మ,పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ కి వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలి



భద్రాచలం జూన్ 10 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వేసవి సెలవులు వినియోగించుకొని, తిరిగి వారి పాఠశాలలకు చేరుకునే గిరిజన విద్యార్థిని, విద్యార్థులువాతావరణం మార్పు వలన అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున, పిల్లల యొక్క మానసిక స్థితిగతులను సంబంధిత హెచ్ఎం, వార్డెన్ గమనించి తప్పనిసరిగా వైద్య చికిత్సలు చేయించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారుసోమవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో గిరిజన దర్బార్ ప్రారంభానికి ముందు సంబంధిత యూనిట్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించిన అనంతరం వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో వివిధ సమస్యల గురించి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పొడు భూముల సమస్యలు, పోడు భూముల పట్టాల కొరకు భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాల కొరకు, గురుకులం కళాశాలలో సీట్లు ఇప్పించుట కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు మోటార్లు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, కుటుంబాన్ని పోషించు కోవడానికి జీవన భృతి కల్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పిం చారని ఆయనఅన్నారు.అశ్వాపురం మండలం గొంది గూడా గ్రామానికి చెందిన రామయ్య పోడు పట్టాలో పేరు మార్పు కొరకు, ములకలపల్లి మండలం పోతూరు గ్రామానికి చెందిన సరోజిని పోడు భూముల పట్టా ఇప్పించుట కొరకు, ఇల్లందు మండలం కు చెందిన వాంకు డోత్ భారతి కుటుంబాన్ని పోషించు కోవడానికి డైలీ వేజ్ ఉద్యోగం కొరకు, బూర్గంపాడు మండలం వీర వెండి గ్రామానికి చెందిన వెంకటేష్ మరియు 12 మంది గిరిజనులు వారి గ్రామానికి కరెంటు స్తంభాలు కరెంటు లై ను బోరు మోటార్లు ఇప్పించుట కొరకు, ఆళ్ల పల్లి మండలం రామోజీ గూడెం గ్రామానికి చెందిన 15 మంది గిరిజనులు వారి పొలాలకు త్రీ పేస్ కరెంట్ లైన్ ఇప్పించుట కొరకు, అశ్వరావుపేట మండలం రాజు నగర్ గ్రామానికి చెందిన శ్రీమతి సుజాత మరియు 20 మంది గిరిజన కుటుంబాలు పంటలు పండించు కోవడానికి బోర్లు వేయించుటకొరకు, అశ్వాపురం మండలం తుమ్మలచెరువుకు చెందిన సంగీత గురుకులం కళాశాలలో సీటు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, నూతనంగా చేపల సొసైటీలు ఏర్పాటు కొరకు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు తో పాటు ఆన్లైన్ చేయించి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతలవారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్సిఓ గురుకులం వెంకటేశ్వర రాజు, ఏ డీ ఎం హెచ్ ఓ భాస్కర్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏపీవో పవర్ మునీర్ పాషా డిఎస్ఓ ప్రభాకర్ రావు ,మేనేజర్ఆదినారాయణ ,ఎస్ డి సి వెంకటేశ్వర్లు ,వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుఖనాలు తనిఖీ



పెనుబల్లి : జూన్ 10 ( నిజం చెపుతాం )పెనుబల్లి మండలంలో సోమవారం రావు %ఢ% రావు ఎంటర్ప్రైసెస్, సాయి రామ్ ట్రేడర్స్, మనగ్రోమోర్ సెంటర్, శ్రీ వీర హనుమాన్ ట్రేడర్ షాపుల్లో ప్రత్తి విత్తన విక్రయాలు, ఫెర్టిలైజర్ ఇన్వెన్టరీ వెరిఫికేషన్ సిస్టమ్ ఆఫ్ నందు ఎరువుల నిల్వలు నమోదులను తనిఖీ చేయటం జరిగింది. విత్తన దుకాణదారులు పత్తి విత్తనాలను యం ఆర్ పి ధరలకే విక్రయించాలని అదేశించడం జరిగింది

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని సమ్మెకు దిగిన ఏరియా హాస్పిటల్ ఔట్సోర్సింగ్ కార్మికులు

**– హాస్పిటల్ చైర్మన్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హామీ**
**– పది రోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే తిరిగి సమ్మె కొనసాగిస్తాం సిఐటియు**





భద్రాచలం జూన్ 10 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు శానిటేషన్ ,సెక్యూరిటీ గార్డ్, ఇంటెన్సివ్ కేర్ యూనిట్స్ లోపనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న 4 నెలల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి సమ్మె చేపట్టారు ఈరోజు తెల్లవారుజాము నుండి శానిటేషన్ పనులు నిలిపివేయడంతో ఎక్కడికక్కడ శానిటేషన్ పనులు స్తంభించిపోయాయి. సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ఆకలి బాధలు ప్రభుత్వానికి పట్టడం లేదని అన్నారు. ప్రతి నెల 7వ తేదీ లోపు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని జీవోలో ఉన్నప్పటికీ సదరు కాంట్రాక్టర్ కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని, పిఎఫ్ ఈఎస్ఐ లకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు కార్మికులకు తెలియ చెప్పాల్సి ఉన్నప్పటికీ అలా చేయడం లేదని అన్నారు. కార్మికులకు రూ “15,600/- లు ఇవ్వాలని జీవోలో ఉన్నప్పటికీ కేవలంరూ “11000/- లు మాత్రమే ఇస్తున్నారని, చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు సక్రమంగా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో చేర్చి కాంట్రాక్టు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు జీతాలు సక్రమంగా నెల నెల చెల్లించకపోవడం వల్ల ఇంటి కిరాయిలు కట్టుకోలేక, పాలు, కిరాణా బాకీలు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతినెలా కార్మికులకు జీతాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. సమ్మెతో శానిటేషన్ పనులు స్తంభించడంతో స్పందించిన హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ చొరవతో ఐటీడీఏ పీవో ఒక నెల వేతనం తక్షణమే మంజూరు చేయడం జరిగింది.హాస్పిటల్ చైర్మన్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు సమ్మె శిబిరానికి వచ్చి మిగతా రెండు నెలల పెండింగ్ వేతనాలు పది రోజులలో చెల్లించేందుకు కృషి చేస్తామని , కాంట్రాక్టర్ ను పిలిపించి కార్మికులు, సిఐటియు నాయకులు సమక్షంలో ఈఎస్ఐ, పిఎఫ్ ఇతర సమస్యలపై చర్చిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మెను తాత్కాలికంగా విరమించడం జరిగింది. ఇచ్చిన హామీలను 10 రోజులలో అమలు చేయకుంటే తిరిగి సమ్మె కొనసాగిస్తామని సిఐటియు సిఐటియు నాయకులు, కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సిఐటియు నాయకులు బండారు శరత్ బాబు, పి సంతోష్ కుమార్, జి లక్ష్మీకాంత్, భూపేంద్ర ,రమాదేవి ,కృష్ణ భవాని ,సుల్తానా ,శ్రీకాంత్,పెద్ద రమణ, తదితరులు పాల్గొన్నారు.హాస్పిటల్ కార్మికుల సమ్మెకు ఐద్వా పట్టణ కమిటీ తమ సంఘీభావాన్ని తెలియజేసింది. ఐద్వా పట్టణ కార్యదర్శి డి లక్ష్మి పట్టణ ఆఫీస్ బేరర్స్ ఎన్. లీలావతి జి రాధా పట్టణ కమిటీ సభ్యులు కనక శ్రీ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బీఈడీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

**– ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**



భద్రాచలం జూన్ 10 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాల నుండి ఉపాధ్యాయ శిక్షణ కొరకు గిరిజన బీఈడీ కళాశాలలో ప్రవేశం పొందుతున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారుభద్రాచలం గిరిజన బీఈడీ కళాశాలరాష్ట్రంలోనే అత్యుత్తమ శిక్షణ కళాశాల గా గుర్తింపు పొందిందని కళాశాలలో విద్యార్థుల హాజరు 100% ఉంటుందని ,ఉపాధ్యాయ పోటీ పరీక్షలలో కూడా గిరిజన బీఈడీ కళాశాలలో శిక్షణ పొందిన విద్యార్థులు ప్రథమంగా ఉంటూ ఉద్యోగాలు సాధి స్తున్నారని ఆయన అన్నారు. కళాశాలలో ఉపాధ్యాయ శిక్షణతో పాటు జీవన నైపుణ్యాలు, నైతికత, మూర్తిమత్వ వికాసం, తదితర అంశాల పట్ల ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు గిరిజన బీఈడీ కళాశాల పూర్తిస్థాయి వనరులతో అత్యుత్తమంగా నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఇతర అధికారుల సహాయ, సహకారాలు సూచనలతో మంచి ఫలితాలతో నిర్వహించబడుతుందని, ఇకముందు కూడా గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు మరింత సమిష్టి కృషితో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పనిచేయాలని తెలుపుతూ ఈ సందర్భంగా వారికి మరియు విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

## 33వ డివిజన్లో ప్రధాన నాలా మట్టి పూడిక తొలగింపు



రామగుండం జూన్ 10 (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని,33వ డివిజన్ లో స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా ప్రధాన నాలా మట్టి (పూడిక) తొలగింపు,పనులను మున్సిపల్ సిబ్బందితో చేపట్టిన కార్పోరేటర్ దొంత శ్రీనివాస్ డివిజన్ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సహాయ సహకారాల తో.. మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామ%శీ%. 33 వ డివిజన్ కార్పొరేటర్.ఈరోజు జరిగిన కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ పరిధి స్థానిక 33వ డివిజన్ లో 5 ఇంక్లైన్ కాలనీ ప్రధాన నాలా లో చెత్తాచెదారం మట్టి పేరుకుపోవడంతో దోమలు మరియు దుర్వాసన వస్తుంది అని బస్తీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి రామగుండం మున్సిపల్ సిబ్బందితో చెత్తా,చెదారం మట్టి తొలగింపు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ మాట్లాడుతూ..డివిజన్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతతో ప్రధాన నాలలో మట్టి తొలగింపు కార్యక్రమం చేపట్టి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతూ.. ప్రజలకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సహాయ సహకారాలతో ఎల్లవేళల డివిజన్ ప్రజలకు సహాయ సహకారాలు తోపాటు మెరుగైన సేవలందించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి రామగుండం మున్సిపల్ అధికారులకు సూపర్వైజర్ మరియు వారి సిబ్బందికి డివిజన్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

# గిరిజన ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతున్న జిల్లా విద్యాశాఖ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి

- **గిరిజన జిల్లాలో విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి**
- **ప్రభుత్వ నియమాలు పాటించని, నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేటు పాఠశాలల పరిమిషన్లను వెంటనే రద్దు చేయాలి**
- **అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలి**
- **లేనియెడల 20వ తేదీన కలెక్టర్ ఆఫీస్ ముందు భారీ ఎత్తున ఆందోళన, ధర్నా కార్యక్రమం చేపడతాం**
- **బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్**

మహబూబాబాద్ బ్యూరో జూన్ 10 (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో పాల్గొని కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తూ బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ గిరిజన జిల్లాలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు విద్యా శాఖలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతూ గిరిజన ఉద్యోగులను విధుల నుండి తొలగిస్తున్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఇచ్చే డబ్బులకు ప్రకృతి పడి విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్నాడు అనుమతి లేని ప్రైవేటు పాఠశాలల పాఠశాలలపై చర్యలు తీసుకోకుండా వారు పడేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వండర్ కిడ్స్ అనే పాఠశాల గత మూడు సంవత్సరాల నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా నడిపిస్తున్నారు అదేవిధంగా బయ్యారం మండలం గంధం పల్లి లోని అక్షర అనే పాఠశాల ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా సరైన స్కూల్ బిల్డింగ్ లేకుండా వాహనాలకు పర్మిషన్లు లేకుండా విద్య అర్హత లేని ఉపాధ్యాయులు పాఠశాలను నడుస్తున్న కూడా వారు పడేస్తున్న డబ్బులకు ఆశపడి దానిపై చర్యలు తీసుకోవడం లేదు ప్రైవేటు పాఠశాలలో విచ్చలవిడిగా వారికి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న కూడా వాటిపై నియంత్రణ చేయడం లేదు అదే విధంగా ప్రైవేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అమ్ముకుంటున్న కూడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు ఇలాంటి చేతగాని జిల్లా విద్యాధికారి ఉండటం వలన మహబూబాబాద్ గిరిజన జిల్లాలో



విద్యాభివృద్ధి చెందలేక పోతుంది కాబట్టి స్థానిక కలెక్టర్ దీనిపై విచారణ జరిపి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న గిరిజనుల పట్ల జాతి వివక్ష చూపుతున్న జిల్లా విద్యాధికారి రామారావు ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు లేనియెడల ఈనెల 20 తారీకున అన్ని విద్యార్థి సంఘాలు కుల సంఘాలను కలుపుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు

## వరుస గని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి



రామగుండం జూన్ 10, (నిజం చెపుతా%శీ%) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని ఏరియాలోని, ఇటీవల వరుసగా జరుగుతున్న బొగ్గు గని కార్మికుల ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, బి ఎం ఎస్ రాష్ట్ర నాయకులు యాదగిరి సత్తయ్య, సింగరేణి డైరెక్టర్ ఎన్ వి కె శ్రీనివాసుకు వినతి పత్రం అందించారు. గోదావరిఖని ఇల్లందు బంగ్లా ఏరియాలోని డైరెక్టర్ క్యాంపు కార్యాలయా%శీ%లోని ఆయనను కలిసి వినతి పత్రం ఇచ్చి, విన్నవించారు. అలాగే రక్షణ కమిటీలలో జాతీయ సంఘాల నాయకులకు ప్రాతినిధ్యం కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారంగపాణి ,హరీష్ శ్రీనివాస్, సాంబయ్య మొదలగు నాయకులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు నివాస స్థలాలు కేటాయించాలి




రామగుండం జూన్ 10, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణం, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం, నివాస స్థలాలు కేటాయించాలని ఉద్యమకారుల ఫోరం నాయకులు మాద నారాయణరెడ్డి, కళావతి డిమాండ్ చేశారు .ఈ మేరకు గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో, ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యమకారులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం.. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి శాంత, లక్ష్మి, సీత ,మల్లయ్య తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## 32డివిజన్ లోని పెండింగ్ లో ఉన్న పనులను అన్ని పూర్తి చేయగలరు

**- ఉచిత అంతక్రియల కార్యక్రమాన్ని వెంటనే పున:ప్రారంభించండి**



రామగుండం జూన్ 10, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధిపెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని,ఎల్ బి. నగర్ హోటల్ నర్సయ్య ఇంటి నుండి లక్ష్మి నగర్ మొత్తం రోడ్లు అద్వానం గా ఉన్నాయి. వెంటనే చర్యలు చేపట్టగలరు. పనులు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండిఅయిత శివ కుమార్ 32 వ డివిజన్ కార్పొరేటర్.డివిజన్లోని పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అని దాదాపుగా ఆరు నెలలుగా ఎలక్షన్ కోడ్ తో అన్ని పనులు పెండింగ్ లో ఉన్నాయి. ఇకనైనా వెంటనే పనులు ప్రారంభించి ప్రజల అవస్థలను తొలగించాలని అలాగే దాదాపుగా ఆరు నెలలుగా ఆగి పోవడంతో నిరుపేద కుటుంబాలు అంత్యక్రియల సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రామగుండానికి ఉచిత అంత్యక్రియల కార్యక్రమంతో రాష్ట్రవ్యాప్తంగా ఎంతో కీర్తి వచ్చిందని రామగుండంన్ని ఎన్నో కార్పొరేషన్లు గ్రామపంచాయతీలు స్ఫూర్తిగా తీసుకొని ఉచిత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,మనం ఆపడం వల్ల ప్రజల్లో తీవ్ర అసహనం రామగుండం కార్పొరేషన్ పై ఎదురవుతుందని ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టాల్సిందిగా కార్పొరేటర్ అయితశివకుమార్ కోరారు.

# నులి పురుగులను నిర్మూలిద్దాం... పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదాం

**- అడిషనల్ కలెక్టర్ శ్రీజ.**





ఏటూరునాగారం(ములుగు)జూన్ 10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ను పురస్కరించుకొని ఈరోజు ములుగు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆదేశంతో జిల్లా టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా అధికారులు జిల్లా రెవెన్యూ ఆఫీసర్, జిల్లా పంచాయతీ ఆఫీసర్, జిల్లా విద్యాధికారి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి, జిల్లా స్పోర్ట్స్ అధికారి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు మరియు ఇతరులు పాల్గొన్నారు. ఈనెల 20వ తారీఖున చేపట్టనున్న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమము పై అడిషనల్ కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ పిల్లలలో నులిపురుగుల సంక్రమణ ప్రభావం వలన రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి లేకపోవుట, బలహీనత మరియుఆందోళన ,కడుపునొప్పి వికారము మరియు విరేచనాలు, బరువు తగ్గడం లాంటి దుష్ప్రభావాలు కనిపిస్తాయని తెలిపారు. కాబట్టి విద్యార్థి విద్యార్థినుల పిల్లలకు మరియు బడి బయట ఉన్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు విధిగా ఇప్పించాలని, ఈ నులి పురుగుల బారి నుండి పిల్లలను కాపాడాలని, దాని కొరకు లైన్ డిపార్ట్మెంట్ కు చెందిన ప్రతి ఒక అధికారి కృషి చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య నులిపురుగుల సంక్రమణ గురించి మాట్లాడుతూ, నులిపురుగులలో ఎలిక పాములు, నులిపురుగులు, కొంకి పురుగులు మూడు రకాల క్రిములు ఉంటాయని, ఇవి పిల్లలు ఆరు బయట వట్టికాళ్లతో ఆడుకున్నప్పుడు, చేతులు కడుక్కోకుండా ఆహారం భుజించినప్పుడు, బహిరంగ ప్రదేశంలో మలవిసర్జన చేయుట వలన, అపరిశుభ్ర పరిసరాల వలన ఇవి సంక్రమిస్తాయని, దీనివలన పిల్లలు ఏకాగ్రత కోల్పోతారని, పని సామర్థ్యం తగ్గిపోతుందని తెలిపారు. పిల్లల్లో కడుపునొప్పి ఇలాంటి సమస్యలు ఏర్పడతాయని తెలిపారు, నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని నియంత్రించడానికి ఎప్పటికప్పుడు గోర్లను శుభ్రంగా చిన్నవిగా ఉంచుకోవాలని కత్తిరించుకోవాలని, ఎల్లప్పుడూ పరిశుభ్రమైన నీటిని త్రాగాలని ఆహారంపై మూతలు ఉంచాలని, పండ్లను మరియు కాయగూరలను శుభ్రమైన నీటితో కడగాలని, మన చుట్టూ ఉన్న పాఠశాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఆరు బయటకు వెళ్ళినప్పుడు కాళ్లకు పాదరక్షలు ధరించాలని, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకుండా మరుగుదొడ్డినిఉపయోగించుకోవాలని,భోజనం చేసే ముందు మరియు మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుకోవాలని తెలియజేశారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కొరకు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేటు ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు అందరూ తమ వంతుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, వారి ఆరోగ్యాన్ని సంరక్షించుట మనందరి కర్తవ్యం అని, ఆరోగ్యకరమైన భావి భారత సమాజాన్ని అందించాలంటే, నిర్మించాలంటే, పిల్లలలోని నులిపురుగులను నిర్మూలించాల్సిన అవసరం ఉందని కోరారు.అనంతరము ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ ఆల్బెండజోల్ 400 మిల్లి గ్రాముల మాత్ర ఒకటి నుండి రెండు సంవత్సరంల వయసు గల పిల్లలకు సగం మాత్ర రెండు చెంచాల మధ్య సగం మాత్రమే పొడిచేసి నీరు కలిపి తాగేయాలని,రెండు నుండి మూడు సంవత్సరంల వయసు గల పిల్లలకు పూర్తి మాత్ర ఆల్బెండజోల్ రెండు చెంచాల మధ్య మాత్రను పొడిచేసి కొద్దిగా నీరు కలిపి తాగించాలని 3 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రను పిల్లలకు మ్రింగించాలని త్రాగు నీరు అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలని ,మాత్రను చెంచా సహాయంతో పిల్లలకు ఇవ్వాలని ,మాత్రను వారి తల్లిదండ్రులకు ఇచ్చి ఇంటికి పంపొద్దు అని, మన ముందే మాత్రను మింగే విధంగా వారిని చూడాలని తెలిపారు. ఇది 20వ తారీఖున జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు మరియు అంగన్వాడీ సెంటర్లలో, ప్రైవేటు పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, తల్లిదండ్రులు వారి పిల్లలకు విధిగా ఈ మాత్రలు మింగే విధంగా చూడాలని కోరారు. జిల్లాలో 611 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, ఒకటి నుండి ఐదు సంవత్సరంల పిల్లలు 13349 మంది ఉన్నారని మొత్తము పిల్లలు ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు వారు 73,544 మంది ఉన్నారని, వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, వాటిని వితరణ చేయడం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కూడా జరిగిందని తెలిపారు. అనంతరము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో జిల్లాలోని వైద్యాధికారులకు, లకు, ఆర్బీఎస్కె మెడికల్ ఆఫీసర్లకు, సూపర్వైజర్ సిబ్బందికి నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం పై ఓరియంటేషన్ శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, జిల్లాలో వైద్యాధికారులందరూ తమ తమ మండలాలలో మండల టాస్కోఫోర్స్ మీటింగు ఏర్పాటు చేసుకోవాలని, ఆ యొక్క మీటింగ్ లో లైన్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన అంగన్వాడీ సూపర్వైజర్స్, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వైద్య సిబ్బందికి అందరికి నులిపురుగుల నియంత్రణ గురించి తెలియజేయాలని, నూటికి నూరు శాతం అర్హత కలిగిన పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇప్పించాలని ఆదేశించారు. నులిపురుగుల నిర్మూలన మాత్ర పిల్లలకు మరియు పెద్దలకు కూడా సురక్షితమైనదని, ఈ మాత్ర పిల్లలకు పాఠశాలలో మాత్రమే ఇవ్వాలని, జబ్బుతో ఉన్నా లేదా ఏదైనా ఇతర మందులు వాడుతున్న పిల్లలకు ఈ నులిపురుగుల నిర్మూలన మాత్ర ఇవ్వకూడదు అని, పిల్లలు మాత్రను బాగా నమిలి మింగాలని మరియు శుభ్రమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, మాత్ర వేసుకున్న తర్వాత వికారం స్వల్ప కడుపునొప్పి వాంతులు విరేచనాలు మరియు అలసట అనేవి కొంతమంది పిల్లలలో ప్రత్యేకంగా ఎక్కువ నులుపురుగుల సంక్రమణ ఉన్నవారిలో కలుగవచ్చని, దాని గురించి కంగారు పడకూడదని, ఏవైనా అలాంటి లక్షణాలు ఉంటే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ మాత్రలు ఇప్పించాలని,ఏ ఒక్కరు కూడా ఆల్బెండజోల్ తీసుకోకుండా ఉండకూడదని, పిల్లలలోని ఆరోగ్యాన్ని కాపాడుటలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని,వైద్య సిబ్బందికి మరియు ఆశా కార్యకర్తలను కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ లు డాక్టర్ శ్రీకాంత్,డాక్టర్ పవన్ రియు జిల్లాలోని వైద్యాధికారులు, డాక్టర్స్, ఆర్ బి ఎస్ కే డాక్టర్లు, ఎం సి హెచ్ డాక్టర్స్, సూపర్వైజర్ వైద్య సిబ్బంది ,జిల్లాలోని కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య, మానిటరింగ్ సూపర్వైజర్ సంపత్, సి హెచ్ ఓ సంపత్ రావు,దుర్గారావు,భాస్కర్ ,డీపీఎంఓ సాంబయ్య మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ప్రకటించిన హామీలు అమలు చేయాలి



చెనరావుపేట రిపోర్టర్ జూన్ 10(నిజం న్యూస్ )చెన్నారావుపేట ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి ఈరోజు చెన్నారావుపేట మండల తహశీల్దార్ గారికి ఎం సిపిఐ యూ పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు ఆరు నెలలు అవుతున్నది మీరు ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసినారు మీరు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని అన్నారు వృద్ధులకు 4000 పెన్షన్ ఇవ్వాలని వికలాంగులకు 6000 పెన్షన్ ఇవ్వాలి,ప్రతి మహిళకు నెలకు 2500 లు చేసిన వాగ్దానము అమలు చేయాలి , గ్యాస్ సిలిండర్ కు 500 ల కు నేరుగా లబ్ధిదారులకు అందించాలి, రెండు లక్షల రైతుల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలి, కౌలు రైతులకు రైతుబంధు మరియు కౌలు రైతులకు చేసిన వాగ్దానాలు అమలు చేయాలి, వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న కారణంగా అన్ని బ్యాంకులలో పంట రుణాలు తక్షణమే ఇవ్వాలి, వ్యవసాయ కార్మికులకు ఎన్నికల్లో చేసిన వాగ్దానం సంవత్సరానికి రూం 12000 అమలు చేయాలి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమును మెరుగైన పద్ధతుల్లో అమలు చేయాలి అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి బస్సుల సంఖ్య పెంచాలి , పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలి ప్రభుత్వ పాఠశాలలో కాలేజీలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు తక్షణమే చర్య తీసుకోవాలి సామాన్య విద్యార్థులకు అందుబాటులో లేని ప్రైవేటు విద్యా వ్యవస్థను రద్దు చేయాలి, రాష్ట్రంలో ఉద్యోగ క్యాలెండర్ తక్షణమే ప్రకటించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి, ప్రైవేటు రంగంలో కాకుండా ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు స్థాపించాలి ఉద్యోగ ఉపాధ్యాయ కల్పన చర్యలు తక్షణమే చేపట్టాలి, ఇందిరమ్మ గృహ నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకున్న అర్హులైన వారందరికీ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలి, పోడు వ్యవసాయం పరిరక్షించేందుకు తక్షణమే పోడు వ్యవసాయదారులకు పట్టాలు ఇవ్వాలి అరెస్టు రెవెన్యూ అధికారుల దాడుల నుండి పోడు రైతులకు రక్షణ కల్పించారు, రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డు మంజూరు చేయాలి, లావుని పట్టా భూములకు పట్టాలి ఇవ్వాలి అని అన్నారు .ఈ కార్యక్రమంలో మొగ్రి శ్రీను సాంబయ్య అచ్చా నాయక్ గోరెమియ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ సర్వే విజయవంతం చేయాలి

**- మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేశం.**

ఏటూరునాగారం జూన్ 10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ సర్వే విజయవంతం చేయాలని మిషన్ భగీరథ ఎస్ ఈ మల్లేశం అన్నారు.సోమవారం ఏటూరు నాగారం లోని గిరిజన భవన్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు ఏటూరు నాగారం, కన్నాయి గూడెం , మంగపేట , వెంకటాపురం, వాజేడు మండలాల మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ సర్వేయర్లకు ఈ సర్వేపై శిక్షణ కార్యక్రమాన్ని మిషన్ భగీరథ ఎస్ ఈ మల్లేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఈ మల్లేశం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐదు మండలాల సర్వేలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన గ్రామంలో క్షుణ్ణంగా మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ ద్వారా సర్వే పూర్తి చేసి విజయవంతం చేయాలని , గ్రామాలలో నీటి సరఫరా ఏ విధంగా జరుగుతుంది , నల్లా కనెక్షన్లు ఎన్ని గృహాలుకు అందించడం జరిగింది, నల్లాల నిర్వహణ సరిగా లేకపోయినా తదితర వివరాలు మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ లో నిష్పక్షపాతంగా నమోదు చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డి ఈ వెంకట సతీష్, ఐ ఈ సి షర్పున్నిష , డి పి ఎం కిరణ్, ఐదు మండలాల పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.



# వర్షాకాలం లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**



మహేశ్వరం, జూన్ 10 నిజం, న్యూస్ ప్రతినిధి:వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మీర్పేట్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బడంగ్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ సమస్యలపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎన్నికలకు ముందు గతంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన పనుల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా హెచ్ ఎండి ఏ , ఎస్ ఎన్ డి పి నాళాలు, మెయిన్ రోడ్స్, ఇంటర్నల్ రోడ్స్, స్ట్రీట్ లైటింగ్, త్రాగునీరు వంటి పలు అంశాలపై చర్చించారు. అసంపూర్తిగా ఎక్కడైనా పనులు ఉంటే త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కమిషనర్, రఘు, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ సుర్ణ గంటి అర్జున్, కార్పొరేటర్లు జే. భారతమ్మ కొమరయ్య యాదవ్, భీమిడి స్వప్న జంగారెడ్డి, లిక్కి మమతా కృష్ణారెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, సమ్ రెడ్డి స్వప్న వెంకటరెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, కవిత రామ్ రెడ్డి, రోహిణి రమేష్, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, ఏనుగు రామిరెడ్డి, సుక్కా శివకుమార్, యాతం పవన్ యాదవ్, కో-ఆప్షన్ సభ్యులు రఘునందన్ చారి, మర్రి జగన్మోహన్ రెడ్డి, ఎస్కే ఖలీల్ పాషా, సమైక్య జ్యోతి అశోక్ హెచ్ఎం డబ్ల్యూ డి ఈ హరీష్, మున్సిపల్ కార్పొరేషన్ డి ఈ జ్యోతి రెడ్డి, ఆర్ వో చంద్రశేఖర్ రెడ్డి, ఏ ఈ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# తీగల క్రిష్ణ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి






మహేశ్వరం, జూన్ 10 నిజం, న్యూస్ ప్రతినిధి: సోమవారం టి కె ఆర్ కళాశాలలో హైదరాబాద్ నగర మాజీ మేయర్, మాజీ శాసన సభ్యులు తీగల కృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, మీర్పేట్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి, కందుకూరు జడ్పీటిసి బొక్క జంగారెడ్డి, సీనియర్ నాయకులు బేర బాలన్న, శంకర్ యాదవ్, ముద్ద పవన్ కుమార్, భూపాల్ రెడ్డి, ఎల్లన్న,మాజీ ఎంపీటీసీ సిద్ధార్థ్, మాజీ వార్డు కీసరి యాదిరెడ్డి ,మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు పద్మ, సురేందర్ రెడ్డి, విజయ్ రెడ్డి,పైల్లా శేఖర్ రెడ్డి, సొంటే వెంకటేష్, కాల కుమార్, కే పరశురాం, సంతోష్,మురళి గౌడ్, సుభాష్ రెడ్డి,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

**- ఇన్చార్జ్ ఎంపీపీ సునీత అంధ్యానాయక్.**





మహేశ్వరం, జూన్ 10 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఇన్చార్జి ఎంపీపీ సునీత అంధ్యానాయక్ అన్నారు. సోమవారం మహేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శుల కు జరిగిన సమీక్ష సమావేశాన్ని ఎంపీడీవో శైలజా రెడ్డి, ఎంఈఓ కృష్ణయ్య తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలలో 2024- 25 సంవత్సరానికి గాను పనులను పూర్తి చేయాలని ఆమె అధికారులకు ఆదేశించారు. పాఠశాలలో డ్రైనేజీ, విద్యుత్తు, మంచినీరు, పెయింటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాంప్రసాద్ రెడ్డి, ఏపీ ఎం సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు సువర్ణావకాశం

**- చేవెళ్ల మోడల్ జూనియర్ కళాశాలలో హావర్లీ బేస్డ్ టీచర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ**

**- చేవెళ్ల మోడల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టేనావతి**



చేవెళ్ల జూన్ 10 (నిజం న్యూస్): చేవెళ్లలోని తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాలలో హవర్లీ బేస్డ్ టీచర్ల ఐదు పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ టేనావతి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ల(పీజీటీ) ఐదు సబ్జెక్టుల పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. వీటిలో రెండు తెలుగు, ఒక హిందీ, ఒక ఫిజిక్స్, ఒక జువాలజీ పోస్టులు కలవని తెలిపారు. బోధించేందుకు ఆసక్తిగల ఉపాధ్యాయులు మంగళవారం, బుధవారం రోజులలో తమ తమ విద్యార్హత సర్టిఫికెట్లు తీసుకొని కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. ఆసక్తి ఉన్న వారు ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు, అనుభవం లాంటి అంశాలను ప్రాతిపదికగా తీసుకుని మెరిట్ అభ్యర్థులను ఈ పోస్టులకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చేవెళ్ల, జూన్10 (నిజం న్యూస్) : చేవెళ్ల మండల పరిధిలోని ఊరెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని రామన్న గూడ గ్రామ సమీపంలోని ఓ ఫామ్ హౌస్ లో ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించి, విద్య బుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలో చదివిన నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం గ్రూప్ ఫోటోలు దిగి, సామూహిక భోజనాలు చేశారు. ఇన్ని సంవత్సరాల తర్వాత కలిసి చదివిన మిత్రులంతా ఒకచోట కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. యోగ క్షేమాలను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు శ్రీరాములు, దశరథ్, దయానంద్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం తన సొంత డబ్బులతో పేద విద్యార్థులకు ఇప్పటికీ 250 పైగా చిలకు విద్యార్థులకు చదివిస్తున్న మంచి మనసున్న మనిషి కందాళ ఉపేందర్ రెడ్డి

**- పేదింటి కుటుంబంలో ఎవరన్నా అనవార్యం కారణాల చనిపోతే వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన కందాళ**





( నిజం చెపుతాం ) జూన్ 10 పాలేరు,,అతను కనపడడు అతను చేసిన అభివృద్ధి కనిపిస్తుంది.. మనిషి కన్నా విలువైనది మాట ఆవేశం కన్నా విలువైనది ఆలోచన కోపం కన్నా విలువైనది దయ స్వార్థం కన్నా విలువైనది త్యాగంఈ జనాలు ఎప్పుడు తెలుసుకుంటారు అతను గురించి ఒకరిని ఏడిపించి మనం నువ్వు కోవడం కాదు జీవితమంటే మనం బాధలో ఉన్నా నలుగురి సంతోషం కోసం ఆలోచించడమే నిజమైన స్నేహం తో కూడిన జీవితం కాలం కొన్ని పరిచయాలను మరిపిస్తుంది మరికొన్ని పరిచయాలను గుర్తుచేస్తూ ఉంటుంది కాన్నీ మనసుతో ముడిపడిన పరిచయం ఎప్పటికీ మదిలో నిలిచే ఉంటుంది .తాను ఆలోచించేది జనాల కోసం ఎన్ని మంచి పనులు చేస్తున్న ఆలోచన లేని ప్రతిస్పందన అవగాహన లేని విమర్శ సంపాదన లేని ఖర్చు ప్రయత్నం లేని ఓటమి వీటివల్ల జీవితంలో తాను ఒక్కడే ముజాహిద్ పురం తాన తండా ను ముఖ్యమైన వాటిని కోల్పోవాల్సి వస్తుంది తాను అధికారంలో ఉన్నా లేకున్నా ఆ ఊరి ప్రజల కోసం ఎంతగానో కష్టపడుతుండు ఎదుటి వ్యక్తి లో లోపాల్ని చూపే వాళ్ళందరూ కలిసి అతను అధికారంలోకి వస్తే మన ఆటలు చల్లమంటూ అతనిని మోసం చేసుకుంటూ వస్తున్నారు జనాలు వాళ్ళకి ఏం లోపం లేదనుకుంటాను కానీ నిజానికి అలా చూడడమే వాళ్ళలో ఉన్న అతిపెద్ద లోపం అని మరిచిపోతారు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్లకి అనుకోకుండా చనిపోయిన వాళ్లకి కొన్ని లక్షల రూపాయలు జనాలకి సహాయం చేశాడు కందాల ఉపేందర్ రెడ్డి తాను అడుగు బాటలో నడుస్తున్న బానోత్ ఆర్మీ రవి ఇతను ఎవరో తెలుసా సుద్ధ వాగు తండా చెందిన ఒక సాధారణ మనిషి ఆయన మంచి మనసుకు రుణపడి ఉంటామని గ్రామస్తులు కోరుకుంటున్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2007-2008

**- పదిహేనెళ్ల తర్వాత ఒక్క చోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు**

**- పాత జ్ఞాపకాలు..తీపి గుర్తులతో ఎమోషనల్**



సిరిసిల్ల జూన్ 10(నిజం న్యూస్):రాజన్న సిరిసిల్ల పట్టణం జిల్లా ప్రజా పరిషత్ సెకండరి బాలబాలికల పాఠశాల 2007-2008 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం మండల కేంద్రంలో వెంకంపేట సమీపంలో సాయికృష్ణ పంక్షన్ హల్ నందు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. పదో తరగతి పూర్తి అయినా 15 ఏళ్ల అనంతరం 60 మంది పూర్వ విద్యార్థులు 10 మంది ఉపాధ్యాయులు తిరిగి ఒకే వేదికపై కలిశారు. ఆత్మీయ పలకరింపులు, యోగక్షేమాలతో సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో విద్యార్థులు జరుపుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. వివిధ రంగాల్లో ఎక్కడెక్కడో స్థిరపడి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన అందరూ ఒక్క చోటకు చేరడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను గుర్తు చేసుకున్నారు. అప్పుడు చేసిన అల్లర్లు నెమరు వేసుకున్నారు, చదువుకునే రోజుల్లో తరగతి గది లో జరిగిన మధుర జ్ఞాపకాల గురించి సరదాగా మాట్లాడుకున్నారు. అందరూ కలిసి తమ తమ చరవాణి లో సెల్ఫీ తీసుకున్నారు అనంతరం సరదాగా ఆడి పాడారు. డాన్స్ లతో కేకలు పెట్టి హోరెత్తించారు. తదుపరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు దిలీప్, చిరంజీవి, రఘు, శ్రీను, ఇమ్రాన్ చందులకు ఆత్మీయ సమ్మేళనం విజయవంతంగా నిర్వహించడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయుల మెప్పు పొందారు, పూర్వ విద్యార్థులు ఆప్యాయ పలకరింపులతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా అప్పటి ఏబీవీపీ నాయకులు పడిగే శ్రీనివాస్, బండారి చందు మాట్లాడుతూ బాల్యంలో తల్లిదండ్రులు గురువులైతే విద్యాబోధనతో పాటు సమాజంలో మెలకువలను నేర్పేది ఉపాధ్యాయులని చెప్పుకొచ్చారు. ఉపాధ్యాయుల మెప్పు పొందారు, ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్నికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ పట్టుదలతో చదివి ప్రతి ఒక్కరు నేడు మంచి జీవితాన్ని అనుభవిస్తున్నారని చెప్పారు. ముందు ముందు కూడా ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాటి సంగతులను నెమరు వేసుకున్నారు. ఆ విద్యా సంవత్సరం తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. అప్పటి మధుర స్మృతులు, తీపి సంఘటనలు గుర్తుకు వస్తున్నాయని, వాటిని నెమరు వేసుకొని ఆనందిస్తున్నామని ఆ కలయిక తమకు గర్వకారణంగా ఉందని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందని, ఈనాటి కలయిక మరపురానిదని వారు పేర్కొన్నారు. విద్యా బోధన చేసిన గురువులకు భక్తితో ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి నారాయణ,రాజ్య లక్ష్మి , దశరథం రఘుపతి, సత్తయ్య,కృష్ణ కుమారి, హెడ్ మాస్టర్ మాధవ రావు పాల్గొన్నారు

# ఇటుక బట్టీ లో వ్యక్తి హత్య



మహేశ్వరం, జూన్ 10 నిజం, న్యూస్ ప్రతినిధి:ఇటుక బట్టీలో ఒక వ్యక్తి హత్య చేయ బడిన ఘటన మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో తుమ్మలూరు లో సోమవారం చోటుచేసుకుంది సిఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన తులరామ్ వయసు 45 సంవత్సరాలు. మద్యం మత్తులో తోటి కార్మికుడు తులరామ్ ను పక్క ప్లాన్ తో అంతమొందించి నట్లు అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న తోటి కార్మికులు కొనఊపిరిలో కొట్టుమిట్టాడుతున్న తులారాము ను హాస్పటల్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు.సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రవీందర్ సంఘటన స్థలానికి చేరుకొని డాగ్ స్క్వాడ్ తో పరిశీలించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు.తులారాం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# నీటి ఎద్దడి రావద్దు: ఎమ్మెల్యే కౌసర్



గండిపేట్, జూన్ 10 (నిజం చెపుతాం): కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని నీటి ఎద్దడి లేకుండా చేయాలని వాటర్ వర్క్స్ మెహిదీపట్నం పట్నం డివిజన్ జనరల్ మేనేజర్ మహేందర్ ను కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ ఆదేశించారు. నియోజక వర్గం పరిధిలో లంగర్ హౌస్, గోల్కొండ, కార్వాన్,నానాల్ నగర్, టోలిచౌకి తదితర ప్రాంతాల్లో ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా చూడాలని అవసరమనుకుంటే కొత్త పైపులైన్లను వేసి నీటిని సరఫరా చేయాలని తెలిపారు. అంతేకాకుండా మురికినీటి వ్యవస్థ కూడా పరిశీలించి, రోడ్డుపై మురికి నీరు ప్రవహించకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని చెప్పారు. నీటి సరఫరా లో మురుగునీరు సరఫరా రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కలుషితమైన మంచినీటి సరఫరా అయితే వెంటనే చర్యలు చేపట్టి, అవసరమనుకుంటే పైప్ లైన్లను మార్చాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా లంగర్ హౌస్ బాపు ఘాట్ గాంధీ నగర్ లో కలుషితమైన వాటర్ సరఫరా అవుతున్నట్లు తెలిపారు. వెంటనే మురికి నీరు సరఫరా కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. లంగర్ హౌస్ వాటర్ వర్క్స్ మేనేజర్ రమేష్, ఎంఐఎం నాయకుడు బాక్సర్ విజయ్ ఆనంద్ తదితరులు ఉన్నారు.

# లంగర్ హౌస్ లో అభివృద్ధి పనులను చేపట్టాలి




గండిపేట్, జూన్ 10 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ లోని పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ ను స్థానిక ఎం ఐ ఎం మహిళ నాయకురాలు సునంద కోరారు. సోమవారం ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ ను వారు సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లంగర్ హౌస్ పరిధిలోని పలు సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తమకు తెలియచేయాలని వారు స్థానిక నాయకులను సూచించారు. ప్రదీప్ సింగ్, మహేష్, రాజు తదితరులు ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో ఉన్నారు.


# విత్తన డీలర్ల దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించిన. ఏవో శివరాం ప్రసాద్



చర్ల జూన్ 10 (నిజం న్యూస్) విత్తన డీలర్ల దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్ లను మండల వ్యవసాయ శాఖ అధికారి క్షుణ్ణంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన దుకాణాలు స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని మండల వ్యవసాయ అధికారి శివరాం ప్రసాద్ అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. విత్తనాల అమ్మకాలకు సంబంధించిన బిల్లులను,స్టాక్ రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తనాలను మాత్రమే అమ్మాలని,విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన దృష్ట్యా వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని, విత్తనాల కృత్రిమ కొరతను సృష్టించవద్దని కోరారు.

# ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న 35 - 40 వయోపరిమితి పెంపు డిమాండ్ ను పోరాడి సాధించిన ఐ ఎన్ టి యు సి సర్క్యులర్ విడుదల చేసిన సింగరేణి యాజమాన్యం

రామగుండం జూన్ 10, (నిజం చెపుతా%శీ%) తెలుగు దినపత్రిక ప్రతినిధిసింగరేణి వ్యాప్తంగా ఎన్నో ఏళ్లుగా వేలమంది కార్మికులు పిల్లలు వేచి చూస్తున్న వాళ్లకు ఎట్టకేలకు ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ ప్రసాద్ కృషి మరియు కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం చే ,శుభవార్త వినిపించింది .అనేక ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న డిమాండ్ ఉద్యోగుల 30 -40 వయోపరిమితి పెంపు సమస్యను అనేకసార్లు యాజమాన్యం పై ఒత్తిడి తెచ్చి ,సమస్య తీరేలా చూసిన ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్. దీనివల్ల వేలాది మంది కార్మికుల పిల్లలు లబ్ధి పొందే అవకాశం ఉంది. కార్మికుల హక్కుల కోసం పోరాడే యూనియన్ కేవలం ఐ ఎన్ టి యు సి నేనేనని మరోసారి రుజువు అయింది.



# నిషేదిత (బీటీ-3) నకిలీ పత్తి విత్తనాలు పట్టుకొన్న సిపి టాస్క్ ఫోర్స్ పోలీసులు

**- 107 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాదీనం**



రామగుండం జూన్ 10, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని,కల్తి, నకిలీ విత్తనాల అక్రమ రవాణా నిర్మూలించి అన్నదాత కు అండగా నిలవడమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ సీపీ టాస్క్ ఫోర్స్ వరుస దాడులు నిర్వహిస్తున్నారు.సోమవారం నమ్మదగిన సమాచారం మేరకు సీపీ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్ , ఎస్సై ఉపేందర్, భీమారం ఎస్ ఐ రాములు , భీమారం వ్యవసాయ అధికారి మార్క్ గ్లాడ్ స్టన్ మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది లతో.. కలిసి సోమవారం ఉదయం మంచిర్యాల జిల్లా లోని బీమారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆవడం ,ఎక్స్ రోడ్ వద్ద ఒక వ్యక్తి మూడు సంచులతో ఆటో కోసం ఎదురుచూస్తూ అనుమానాస్పదంగా కనిపించగా, అతనిని పట్టుకొని సంచులు తనిఖీ చేయగా ఒక క్వింటాలు ఏడు (107) కేజీల కిలోల నకిలీ పత్తి విత్తనాలు లభించాయి. విచారణ చేయగా.. అతని పేరు చుండు నాగేశ్వరరావు అని, భీమారంలో కౌలుకు వ్యవసాయం చేస్తానని, గుంటూరు జిల్లాకు చెందిన తాను, కర్నూలులో గుర్తుతెలియని వ్యక్తి వద్ద నుంచి తక్కువ ధరకు నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేసి మంచిర్యాల ప్రాంతంలోని అమాయకపు రైతులకు ఎక్కువ ధరకు అమ్ముట కొరకై తీసుకువచ్చానని, ఆర్టీసీ బస్సు దిగి ఆటో కోసం ఇక్కడ ఉన్నానని తెలపడం జరిగింది.

**నిందితుడి వివరాలు...**

చుండు నాగేశ్వర్ రావు తండ్రి పేరు, వెంకటేశ్వర్లు, వయస్సు: 59, క్యాస్ట్: ఖమ్మ ఓ సి సి: అగ్రికల్చర్, ఆర్/ఓ. నియర్ జెడ్ పి హెచ్ ఎస్ , చేకూర్తి సత్యనారాయణ హౌమ్, బీమారం, ఎన్/ఓ. కోయవారిపాలెం , పత్తిపాడు , గుంటూరు . తదుపరి విచారణ నిమిత్తం నిందితుడ్ని మరియు నకిలీ (బీ టీ) పత్తి విత్తనాలను స్వాదీన పర్చుకొని, భీమారం పోలీస్ వారికి అప్పగించడం జరిగింది.

# ప్రయివేట్ ఫీజుల దోపిడిని అరికట్టాలి

**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్.**

**- అనుమతులు లేకుండా అడ్మిషన్ చేస్తున్న గుర్తింపు లేని పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి.**



బయ్యారం:జూన్.10.(నిజం చెపుతాం )నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ ప్రయివేట్ కార్పొరేట్ పాఠశాల కళాశాలలో ఫీజులో దోపిడీని అరికట్టాలని అదేవిధంగా ఫీజులనియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సోమవారం బయ్యారం మండల కేంద్రంలోని పిడిఎస్యు నాయకులు శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ... బయ్యారం లో అనుమతులు లేకుండా కొన్ని బడా ప్రైవేట్ మరియు పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అడ్మిషన్లు చేయడమే కాకుండా రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదేవిధంగా ఫీజులు హద్దు లేకుండా మితిమీరి పెంచుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి జలగలాగా పట్టిపీడిస్తున్నారని, పేద విద్యార్థుల రక్తం తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చెందారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల విద్యార్థులకు 25శాతం ఉచితంగా విద్యను అందించాలని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల దోపిడి అరికట్టాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కార్తీక్, శ్రీరామ్, మహేందర్, సంతోష్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన, గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి



మహాదేవపూర్(భూపాలపల్లి) జూన్ 10(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్14,000 రూపాయల చెక్కును గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన మందపల్లి లక్ష్మికి చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మడక ప్రతాపరెడ్డి, తులసి మహేష్, నాగుల బాపు, ఒడేటి లక్ష్మారెడ్డి, ములకల శ్రీనివాస్, కావిటి రాజేశం, సంధ్య, నాగరాజు, సుందర్, వెంకట్, తిరుపతి, కొయ్యల మహేష్, సురేష్, బొందయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ .10 (నిజం చెపుతాం).సోమవారం ప్రజల నుండి స్వీకరించిన గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ లోని ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో పాటు అదనపు కలెక్టర్ లోకల్ బాడీ లెనిన్ వత్సల్ టోప్పో , అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ గార్లు పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో ( 113 ) దరఖాస్తులు వివిధ సమస్యల పైన వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు ఎండర్స్ చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో సీఈఓ నర్మద, జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**

**- వర్షాకాలం మూడు నెలలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి.**





ఏటూరునాగారం(ములుగు)జూన్10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఆర్ అండ్ బి, ఇరిగేషన్ , పంచాయతీ రాజ్ శాఖల అధికారులు వెంటనే మరమ్మత్తు పనులను ప్రారంభించాలనిప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.సోమవారం కలేక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూశాఖకుసంబంధించినవి (20), ఉద్యోగాలకు సంబంధించినవి (09), పెన్షన్ కు సంబంధించినవి (09), ఇతర శాఖలకు సంబంధించినవి (17), మొత్తం (55) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి లతో కలిసి దరఖాస్తుల స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.వర్షాకాలం మూడు నెలలు జిల్లా అధికారులు , నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ఆర్ అండ్ బి , ఇరిగేషన్ , పంచాయతీ రాజ్ శాఖల అధికారులు వెంటనే మరమ్మత్తు పనులను ప్రారంభించాలని , వర్షాల నేపథ్యంలో రెడ్ జోన్ లో ఉండే ప్రాంతాల పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తమ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, జిల్లా పశువైద్యాదికారి జె రవికుమార్, డి ఈ ఈ టీజీ ఎన్పీడీసీఎల్ పినాగేశ్వరరావు , డి ఐ ఓ ఇరిగేషన్ డి అప్పలనాయుడు, డి ఈ ఓ పాణిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చంద్ర, మత్స్య శాఖ అధికారి శ్రీపతి,డి సి ఓ సర్దార్ సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన షాపులు తనిఖీ





బయ్యారం :జూన్.10.(నిజం చెపుతాం) బయ్యారం మండలంలోని రైతు మిత్ర విత్తన షాపు, రామచంద్రపురం లోని సనా ట్రేడర్స్, మరియు శ్రీరామ ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులలో టాస్కోర్స్ టీం తనిఖీలు నిర్వహించడం జరిగినది. ఈ తనిఖీలో భాగంగా ఫార్మా డీటెయిల్ రిజిస్టర్, ఇన్వాయిస్ బిల్స్ ,క్యాష్ బిల్స్, ప్రిన్సిపల్ సర్టిఫికెట్, స్టాక్ బోర్డ్, ప్రైస్ బోర్డ్, మరియు జియో టి సర్టిఫికెట్లు ఇంకా లోతుగా పరిశీలించి ఏ కంపెనీ నుంచి ఎక్కడి నుండి సీడ్ రిసీవ్డ్ సెంటర్ల నుండి వాకాపు చేయడం జరిగింది రామచంద్రాపురంలోని శ్రీరామ ఫెర్టిలైజర్ అండ్ సీడ్స్ గోదామును తనిఖీ చేయడం జరిగినది.ముందు జాగ్రత్తగా డీలర్లను ప్రికాషన్ చేయడం జరిగినది, ఈ టాస్క్ ఫోర్స్ టీంలో ఎస్సై జి ఉపేందర్ మరియు మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీ పాల్గొనడం జరిగినది.మరియు కానిస్టేబుల్ రమేష్ అలాగే వ్యవసాయ విస్తరణ అధికారి జి సురేష్ పాల్గొనడం జరిగినది. రోజువారి వీధిగా స్టాక్ బోర్డ్ మైంటైన్ చేయాలని చెప్పడం జరిగినది, ఉప్పలపాడు, వెంకటాపురం బాలాజీ పేట, గౌరారం ,నర్సా తండా ,సంగ్యాతండా ,చౌక్ల తండాల్లో అపరిచిత వ్యక్తులు వచ్చి మొబైల్ వానాల మీద ద్వారా ఈ గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు వచ్చి అమాయక రైతులకు పత్తి మరియు మిర్చి విత్తనాలు అమ్ముచున్నారు ,కాబట్టి జర రైతులు జాగ్రత్తగా ఉండి పట్టించినట్లయితే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని చెప్పడం జరిగింది.

# అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ





ఏటూరునాగారం(తాడ్వాయి)జూన్10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను గడువులోపు పూర్తి చేయాలని అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అన్నారు.సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ తాడ్వాయి మండలం ఇందిరానగర్ , కామారం పీటీ, రెడ్డిగూడెం గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్య సంవత్సరంలో తరగతులు పున ప్రారంభం అయ్యే లోపు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులు ఆదేశించారు.విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నా పాఠశాలలలో బడి బాట కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్య శాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని , మండల ప్రత్యేక అధికారి అలెం అప్పయ్య , సమగ్ర శిక్షణ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీలో యువతకు ప్రోత్సాహం

**- డా,,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 10(నిజం న్యూస్ )నర్సంపేట నియోజకవర్గంలో చేరికల కార్యక్రమాన్ని నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహా రాములు అధ్యక్షతన ఏర్పాటు చేయనైనది. చెన్నారావుపేట మండలంలోని ఖల్ నాయక్ తండా నుండి వివిధ పార్టీలకు చెందిన యువకులను బిజెపి వరంగల్ జిల్లా నాయకులు డా,,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. బీజేపీ పార్టీలోకి ఖల్ నాయక్ తండా కి చెందిన గుగులోతు హరిచంద్ర ప్రసాద్, బానోతు రాజకుమార్, గుగులోతు సాగర్, బానోతు మహేందర్, ఆంగోతు కళ్యాణ్, జాటోతు రాజకుమార్, జాటో హేమంత్, గుగులోతు అనిల్, గుగులోతు నగేష్, గుబులోతు అంజి, బానోతు దేవేందర్, బానోతు తరుణ్, బానోతు వీరు, బానోతు నరేష్, లకావత్ తరుణ్, ధారావత్ సంతోష్, గుగులోతు రాకేష్, బానోతు నవీన్, కుర్ర అనిల్ తదితరులు పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా డా,, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో అత్యధికంగా ఉన్న యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు. యువతకు ప్రోత్సాహం ఇస్తూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు. యువతకు కూడా రాజకీయాల్లో ఎన్నో అవకాశాలు ఉంటాయని కావున యువత కూడా రాజకీయాల్లో చేరాలని చెప్పారు. ఇంకా ముందు ముందు చేరే యువతకు కూడా అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి , చెన్నారావుపేట మండల కన్వీనర్ దామెరుప్పుల శేఖర్ , చెన్నారావుపేట మండల నాయకులు దుంకదువ్వ రంజిత్, ఎర్ర రాజు , బక్కతట్ల రవీందర్, మురహరి విజయ్ చెన్నారావుపేట మండల యువమోర్చా అధ్యక్షులు కొనుకటి నవీన్ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అడల్ట్ బిసిజి వ్యాక్సిన్ టీక పై అవగాహన

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి,**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 10, (నిజం చెపుతాం) సోమవారం పట్టణంలోని పత్తిపాక రోడ్డులోని ఐఎంఏ హాల్ లో జిల్లాలో ఉన్న వైద్యాధికారులకు, పల్లె దావకాన డాక్టర్లకు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కి, సూపర్వైజర్ స్టాఫ్ కి, మరియు ఆశా నోడల్ పర్సన్ కి, వయోజన బీసీజీ వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, జిల్లాలో 18 సంవత్సరాల పైబడిన వారందరికీ బీసీజీ టీకా అందించేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి పేర్కొన్నారు. జిల్లాలోని పెద్దలకు ఉచితంగా బీసీజీ వ్యాక్సిన్ అందించేందుకు అవసరమైన కార్యాచరణ తయారు చేయాలని, ఈ శిక్షణ పూర్తయిన తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహి%వ%స్తామని పేర్కొన్నారు. బీసీజి,వ్యాక్సిన్ సార్వత్రిక వ్యాధికి నిరోధక టీకాగా చిన్న పిల్లలకి ఇచ్చేదని, పెద్ద వాళ్లకు అడల్ట్ డోస్ ఇస్తారని, ఎలాంటి అపోహలు పడవద్దని కోరారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, వెల్నెస్ వాక్సినేషన్ కేంద్ర లో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరెవరికి ఇవ్వాలనేది సర్వే ఆధారంగా గుర్తించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ఎచ్ఓ డాక్టర్ అంబరీష్, డాక్టర్ మురళీధర్, డాక్టర్ ప్రశాంత్, డబ్ల్యూహెచ్ఓ కాన్సల్టెంట్, ఎన్ టి ఈ పి, కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు, డాక్టర్ బిందు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, కెవి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, వడ్డే బోయిన శ్రీనివాస్, డి పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ, డీడియం సౌమిత్,నీలిమ శ్వేత, అశోక్ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సిఎంఆర్ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్ జి.**



ఏటూరునాగారం (ములుగు)జూన్10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరోసిఎంఆర్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్రెవెన్యూసి.హెచ్.మహేందర్ జి , సివిల్ సప్లై మేనేజర్ బి.రాంపతి తో కలిసి జిల్లాలోని మిల్లర్ల యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సీఎంఆర్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలనిమిల్లర్లయజమానులకు సూచించారు.ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని,ధాన్యం కొనుగోలు,ఎగుమతులు దిగుమతులు,సీఎంఆర్ ధాన్యం విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సింగరేణి గని కార్మికులకు, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయించాలి

**- టి శ్రీనివాస్ టి జి ఎల్ బి కే ఎస్ గౌరవ అధ్యక్షులు**



రామగుండం జూన్ 10 (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో ఈరోజు తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్ టి యు ) రాష్ట్ర కమిటీ సమావేశం లో సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎం డి చాంద్ పాషా అధ్యక్షతన జరిగింది. ఈ యొక్క సమావేశంలో టి జి ఎల్ బి కే ఎస్ (ఐఎఫ్ టియు) గౌరవ అధ్యక్షులు టీ. టి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం గని కార్మిక వర్గానికి ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు, బొగ్గు ఆధారిత పరిశ్రమలు నెలకొల్పుతామని తద్వారా కోల్ బెల్ట్ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని, కొత్తగా భూగర్భ ఘనులు ఏర్పాటు చేస్తామని అనేక హామీలుఇచ్చి విస్మరించిందన్నారు. ఫలితంగా ప్రజలు గని కార్మికులు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారు. గతం నుండి పెండింగ్ లో ఉన్న కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలన్నీ కూడా అమలు చేయిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి వాగ్దానం చేసిందని ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయింది. సింగరేణిలో కూడా ఎన్నికలు జరిగి ప్రాతినిధ్య గుర్తింపు సంఘాలు గా ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి లు సింగరేణిలో కొనసాగుతున్నాయి. కార్మిక సంఘాలుగా వీరు కూడా మేము గెలిస్తే పెండింగ్ సమస్యలు ఐటి మినహాయింపు, పెరుక్స్ పై జరిగిన కోతను మళ్ళీ ఇప్పించుట, సొంతింటి కల, ఇలాంటి ముఖ్యమైన డిమాండ్లు పరిష్కరిస్తామని కార్మిక వర్గాన్ని నమ్మ బలికారని అన్నారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు రెండు కూడా ఈ రోజున కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉన్నాయి. కనుక సత్వరమే కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయించుటకు పూనుకోవాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం కూడా సత్వరమే తాము ఇచ్చిన హామీల అమలుపట్ల చిత్తశుద్ధిని నిరూపించుకుంటూ తగు చర్యలకు పూనుకొని అమలుకు పూనుకోవాలని డిమాండ్ చేస్తున్నాము లేనిపక్షంలో కార్మిక వర్గంతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో .. టి జి ఎల్ బి కే ఎస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ. కృష్ణ, ఉపాధ్యక్షులు ఈ నరేష్,బి అశోక్,టీ శ్రీనివాస్,సహాయ కార్యదర్శి.ఎండి జాఫర్,పీ కిష్టయ్య, రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి చంద్రగిరి శంకర్, ఎం కొమరయ్య, జె సంతోష్, ఎస్ మల్లేష్, ఎన్ సి బాబు తదితరులు పాల్గొన్నారు.